# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 191 పేజీలు - 09 బుధవారం 04 జూన్ 2025


## రామేశ్వరంనకు ప్రత్యేక రైలు

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 3:** తమిళనాడులో ప్రముఖ పుణ్యక్షేత్రమైన రామేశ్వరం వెళ్లే ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే శుభవార్త చెప్పింది. చర్లపల్లి – రామనాథపురం మధ్య ప్రత్యేక రైళ్లను నడిపించనున్నట్లు– పేర్కొంది. చర్లపల్లి–రామనాథపురం (07695) రైలు ఈ నెల 11 నుంచి 25 వరకు ప్రతి బుధవారం రాకపోకలు సాగిస్తుందని చెప్పింది. అలాగే, రామనాథపురం నుంచి చర్లపల్లి (07696) రైలు ఈ నెల 13 నుంచి 27 వరకు ప్రతి శుక్రవారం రైలు అందుబాటులో ఉంటుందని పేర్కొంది. రైలు నల్గొండ, మిర్యాలగూడ, సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడూరు, చెన్నై ఎగ్మోర్, చెంగల్పట్టు–, విల్లుపురం, చిదంబరం, సిర్కాజీ, మయిలదుతురై, తిరువూర్, తిరుతురైపూండి, అదిరంపట్టణం, పుదుకొట్టై అర్ణతాంగి, కారైకుడి, శివగంగ, మానమాదురై స్టేషన్లలో రైలు ఆగుతుందని పేర్కొంది. రైలులో ఫస్ట్ ఏసీ, సెకండ్ ఏసీ, థర్డ్ ఏసీ, స్లీపర్ క్లాస్, జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు ఉన్నాయని వివరించింది.



## ఐపిఎల్ విజేత ఆర్‌సిబి


- ఐపీఎల్ ఫైనల్లో పంజాబ్‌పై ఉత్కంఠ విజయం
- 18 వ సీజన్‌లో తీరిన బెంగళూరు కల
- ఫైనల్‌లో తడబడ్డ పంజాబ్
- ఆర్‌సీబీ ఖాతాలో తొలి టైటిల్
- రాణించిన బెంగళూరు బౌలర్లు
- తుది మెట్టుపై కింగ్స్ బోల్తా
- 18 ఏండ్ల కోహ్లీ నిరీక్షణ ఫలించిన వేళ

## 24 గంటలు అందుబాటులో మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్

● వాతావరణ శాఖ సూచనలకు అనుగుణంగా ముందస్తు చర్యలు ● వర్షాకాల సన్నద్ధతపై సిఎం రేవంత్ సమీక్ష



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 3:** అనుకున్న సమయానికంటే ముందే నైరుతి రుతు పవనాలు తెలంగాణ రాష్ట్రంలోకి ప్రవేశించాయి. ఈ నేపథ్యంలో భారీ వర్షాలు కురవనున్నాయంటూ ఇప్పటికే వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో వర్షాకాల సన్నద్ధతపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. మంగళవారం హైదరాబాద్‌లో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్ 24 గంటలు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. ఇప్పటికే గుర్తించిన 141 వాటర్ లాగింగ్ పాయింట్స్‌లో వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ పనుల్లో పురోగతిపై ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆరా తీశారు. హార్వెస్టింగ్ వెల్స్‌లోకి చేరే వర్షపు నీటిని ఆటోమేటిక్ పంపుల ద్వారా బయటకు పంపించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వాతావరణ శాఖ సూచనలకు అనుగుణంగా ముందస్తు చర్యలు చేపట్టాలంటూ ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. వర్షాలు, వరదలకు సంబంధించి కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి మానిటరింగ్ చేసేందుకు వివరాలు 2లో



## వరంల్‌లో కరోనా కలకలం


**తొలి అక్షరం/వరంగల్,జూన్ 3:** వరంగల్ జిల్లాలో కరోనా కలకలం సృష్టిస్తోంది. వరంగల్‌లో ఓ ప్రైవేటు– ఆస్పత్రిలో ఆరుగురుకి కరోనా పాజిటివ్ వచ్చినట్లు– తెలుస్తోంది. తీవ్రమైన దగ్గు, జ్వరం, జలుబు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలుగడంతో కరోనా నిర్ధారణ పరీక్ష చేయగా పాజిటివ్ వచ్చినట్లు– తెలుస్తోంది. దీంతో వరంగల్ ప్రజలు తప్పనిసరిగా మాస్కులు ధరించాలని నెటిజన్లు కోరుతున్నారు. వరంగల్‌ను కం–టైన్‌మెంట్ జోన్ ప్రకటిస్తే బాగుంటుందని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది.

## ట్రంప్ ఫోన్‌తో మోడీ సరెండర్

● ఆపరేషన్ సిందూర్‌కు అందుకే బ్రేక్ ● రాహుల్ గాంధీ విమర్శలు



**తొలి అక్షరం/భోపాల్, జూన్ 03 :** ఆపరేషన్ సిందూర్ కొనసాగుతున్న సమయంలో కాల్పుల విరమణకు అంగీకరించడంపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి ఫోన్‌కాల్ రాగానే ప్రధాని నరేంద్ర మోదీ సరెండర్ అయ్యారని ఆరోపించారు. భోపాల్‌లోని రవీంద్ర భవన్‌లో మంగళవారం నాడు జరిగిన పార్టీ సదస్సులో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, బీజేపీ–ఆర్‌ఎస్‌ఎస్ నేతలపై చిన్న ఒత్తిడి వచ్చినా సరే భయపడి పారిపోతారని వివరాలు 2లో



## రాగల రెండురోజులు తేలికపాటి వర్షాలు

- హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 3:** తెలంగాణలో రాగల రెండురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న వివరాలు 2లో

## రైతులకు రక్షణగా భూ భారతి చట్టం

- రైతులను దగా చేసిన ధరణి పోర్టల్
- అత్యంతం పారదర్శకంగా భూభారతి
- కొత్త చట్టాలపై అవగాహన సదస్సులో భట్టి






## కెసిఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు

- నిరసనగా నేడు జాగృతి మహాధర్నా

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్3:** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కమిషన్ నోటీసులు ఇచ్చినందుకు నిరసనగా తెలంగాణ జాగృతి భారీ ధర్నాకు పిలుపునిచ్చింది. జూన్ 4న బుధవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ మహాధర్నా ఇందిరా పార్క్ వద్ద జరగనుంది. ఈ ధర్నాను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్వయంగా నేతృత్వం వహించనున్నారు. కేంద్ర సంస్థలు కేసీఆర్‌పై టార్గెట్ చేసినట్లు ఆరోపిస్తూ, ఇది రాజకీయ కుట్రగా అభివర్ణిస్తూ జాగృతి నిరసన కార్యక్రమాన్ని చేపట్టనుంది. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు సంబంధించి కేసీఆర్‌కు నోటీసులు రావడం, దానిపై తెలంగాణ భవనుల నుండి కార్యకర్తల్లో వివరాలు 2లో

## అమెరికాలో ఇబ్బంది పడితే చెప్పండి


- వారికి బిఆర్‌ఎస్ అండగా నిలుస్తుంది
- అవసరమైన పక్షంలో న్యాయసహాయం కూడా అందిస్తాం
- అమెరికా చట్టాలకు అనుగుణంగా నడుచుకోవాల్సిందే
- మంచి మార్పు దివఘా విద్యార్థులు కృషి చేయాలి
- డాలస్ పర్యటనలో విద్యార్థులతో కెటిఆర్



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్3:** అమెరికాలో వివిధ కారణాలతో ఇబ్బందులు పడే భారతీయ విద్యార్థులకు అండగా నిలబడతామని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎన్నో ఆశలతో ఉన్నత విద్య కోసం వచ్చిన విద్యార్థులు, అవగాహన లేక ఏమైనా తప్పు చేస్తే వారికి అవసరమైన న్యాయసహాయం అందించేందుకు బీఆర్‌ఎస్ అమెరికా విభాగం తరపున ప్రయత్నం చేస్తామని తెలిపారు. అమెరికా వచ్చిన విద్యా ర్థులు ఏదైనా కారణంతో తిరిగి వస్తే అతనితో పాటు వారి కుటుంబం ఎంతో ఆవేదనకు గురవు తుందన్నారు చెప్పారు. అందుకే విద్యార్థులకు అండగా నిలబడేందుకు నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. అయితే విద్యార్థులు కూడా అమెరికా చట్టాలను, అక్కడి సమాజంలో వస్తున్న మార్పులను అర్థం చేసుకొని మసులుకోవాలని సూచించారు. స్థానిక చట్టాలతో పాటు– ఇక్కడి పరిస్థితులను వివరాలు 2లో

## బనకచర్ల ప్రాజెక్ట్ మాకు సమ్మతంకాదు

- దీనిపై ఇప్పటికే కేంద్రానికి ఫిర్యాదు చేశాం
- తెలంగాణ ప్రయోజనాలకు ఇది వ్యతిరేకం
- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 3:** గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్ట్‌ను వ్యతిరేకిస్తున్నామని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. అందులోభాగంగా ఈ ప్రాజెక్ట్‌ను అడ్డుకునేందుకు తాము ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. దీనిని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని అన్నారు. తెలంగాణ ప్రయోజనాలకు ఇది భంగం కలిగిస్తుందన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో వివరాలు 2లో

## రేపు తెలంగాణ కేబినేట్ భేటీ

- పలు కీలక అంశలపై చర్చించే అవకాశం



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్3:** తెలంగాణ ప్రభుత్వం కీలక అభివృద్ధి, పరిపాలనా అంశాలపై చర్చించేందుకు జూన్ 5న కేబినెట్ సమావేశం నిర్వహించనుంది. మధ్యాహ్నం 3 గంటలకు రాష్ట్ర సచివాలయంలో ఈ సమావేశం జరగనుంది. వివరాలు 2లో

## 24 గంటలు అందుబాటులో మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్

(మొదటి పేజీ తరువాయి)

ఒక వ్యవస్థను ఏర్పాటు– చేసుకోవాలని అధికారులకు సూచించారు. వర్షాలు పడినప్పుడు హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్, ఇతర సమస్యలు తలెత్తకుండా పోలీస్, ట్రాఫిక్, హైడ్రా, జీహెచ్ఎంసీ విభాగాలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ నాలుగు విభాగాల అధికారులు సమన్వయంతో పని చేసి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అసంపూర్తిగా ఉన్న నాలాల పూడికతీత పనులు వీలైనంతగా త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆయన కోరారు. ఇక సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపలనున్న కోర్ అర్బన్ రీజియన్‌లో సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. డీసిల్టింగ్ పనులను వేగవంతం చేయాలని సూచించారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని చెరువులు, నాలాలు, రోడ్ల విస్తరణ, అభివృద్ధికి సంబంధించి ప్రత్యేక పాలసీని తయారు చేసే అంశాన్ని పరిశీలించాలని ఉన్నతాధికారులకు సీఎం సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంఓ అధికారులు శేషాద్రి, మాణిక్ రాజ్, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, హెచ్ఎండీఏ అధికారులతో పాటు ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# ఐపిఎల్ విజేత ఆర్‌సిబి

- ఐపీఎల్ ఫైనల్లో పంజాబ్‌పై ఉత్కంఠ విజయం
- 18 వ సీజన్‌లో తీరిన బెంగళూరు కల
- ఫైనల్‌లో తడబడ్డ పంజాబ్
- ఆర్‌సీబీ ఖాతాలో తొలి టైటిల్
- రాణించిన బెంగళూరు బౌలర్లు
- తుది మెట్టుపై కింగ్స్ బోల్తా
- 18 ఏండ్ల కోహ్లి నిరీక్షణ ఫలించిన వేళ

ఐపీఎల్ ట్రోఫీ కోసం 18 ఏండ్లుగా వేచి చూస్తున్న రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) కల ఎట్టకేలకు నెరవేరింది. రెండు నెలల పాటు పదిజట్లతో సాగిన ధనాధన్ సమరంలో ఒక్కో మెట్టు అధిగమిస్తూ, ఎదురైన సవాళ్లను దాటుకుంటూ ఫైనల్ చేరిన ఆర్‌సీబీ.. 18వ సీజన్‌లో తమ టైటిల్ కలను నెరవేర్చుకుంది. ఐపీఎల్‌లో ప్రతి సీజన్ ఆరంభానికి ముందు 'ఈ సాలా కప్ నమ్దే' అంటూ హంగామా చేసే అభిమానుల ఆశలను నెరవేర్చుతూ టైటిల్‌ను తొలిసారి ముద్దాడింది. సీజన్ ఆసాంతం దుమ్మురేపిన పంజాబ్ కింగ్స్‌కు మరోసారి ఆఖరి మెట్టుపై నిరాశ తప్పలేదు. బంతితో పాటు బ్యాట్‌తోనూ విఫలమైన ఆ జట్టు రన్నరప్‌తో సరిపెట్టుకుంది.

## ట్రంప్ ఫోన్‌తో మోడీ సరెండర్

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. ట్రంప్ అక్కడి నుంచి ఫోన్ చేసి చెప్పగానే మోడీ సరెండర్ అయ్యారని విమర్శించారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 1971 సంక్షోభంలో నిర్ణయాత్మక వైఖరి ప్రదర్శించారని రాహుల్ గుర్తుచేశారు. 1971లో అమెరికా సెవెన్త్ ఫ్లీట్ వచ్చినప్పుడు, నేను ఏమి చేయాలో అదే చేస్తానంటూ ఇందిరాగాంధీ చెప్పారని అన్నారు. కానీ ఆర్ఎస్ఎస్, బీజేపీ నేతలకు మాత్రం ఇండిపెండెన్స్ సమయం నుంచీ లొంగుబాటు– లేఖలు రాయడం అలవాటని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ లొంగిపోదని చెప్పారు. గాంధీ, నెహ్రూ, సర్దార్ పటేల్ లొంగిపోయే వ్యక్తులు కారని, సూపర్ పవర్‌లను ఎదిరించి పోరాటం చేశారని చెప్పుకొచ్చారు. కాగా, ఇండియా–పాక్ మధ్య కాల్పుల విరమణకు ఎవరూ మధ్యవర్తిత్వం చేయలేదని కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ ఇటీ–వల వివరణ ఇచ్చింది. ఇరుదేశాల డీజీఎంఏలు నేరుగా చర్చించి కాల్పుల విరమణకు నిర్ణయించినట్టు– ఎంఈఏ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ చెప్పారు. ఆపరేషన్ సిందూర్ ప్రారంభించిన మే 7 నుంచి.. కాల్పుల విరమణ జరిగిన మే 10 వరకూ కేవలం మిలటరీ పరిస్థితిపైనే భారత్, అమెరికా మధ్య సంభాషణలు జరిగాయే కానీ, సుంకాల అశం ఎక్కడా ప్రస్తావనకు రాలేదన్నారు.

## రాగల రెండురోజులు తేలికపాటి వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

సిరిసిల్ల, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలో వర్షాలు కురిసే అవకాశం ఉందని.. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. బుధవారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కొనసాగే అవకాశాలున్నాయని చెప్పింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో జనగామ, మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట, వికారాబాద్‌తో పాటు– పలు జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిశాయి. అత్యధికంగా జనగామ జిల్లా వడ్లకొండలో 1.7 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.

## కెసిఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)



తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతున్న నే పథ్యంలో ఈ మహాధర్నా ప్రాధాన్యత సంత రించుకుంది. ప్ర భుత్వ వ్యవస్థలను దుర్వి నియోగం చేస్తూ మాజీ సీఎం ప్రతిష్టను దెబ్బతీయాలని జరుగుతున్న చర్యలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జాగృతి ఈ నిరసన చేపడుతోందని కవిత పేర్కొన్నారు. ఈ మహాధర్నాలో జాగృతి కార్యకర్తలు, తెలంగాణ సంస్కృతి సంఘాల ప్రతినిధులు, నాయకులు భారీగా పాల్గొనే అవకాశం ఉంది. అధికార సంస్థల నిర్ణయాలను ప్రశ్నించే స్థాయిలో ఇది కీలక కార్యక్రమంగా మారనుంది.

# రైతులకు రక్షణగా భూభారతి చట్టం

- రైతులను దగా చేసిన ధరణి పోర్టల్
- అత్యంతం పారదర్శకంగా భూభారతి
- కొత్త చట్టాలపై అవగాహన సదస్సులో భట్టి



**తొలి అక్షరం/ఖమ్మం,జూన్3:** రైతులకు ఎంతో ఉపయోగపడేలా 'భూభారతి' చట్టాన్ని జాగ్రత్తగా రూపకల్పన చేశామని తెలంగాణ డిప్యూటీ– సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ రైతులకు మేలు చేసేలా చట్టాలురూపొందించిందని, గత బిఆర్ఎస్ మాత్రం రైతులను దగ చేసే చట్టాలను తెచ్చిందన్నారు. అందుకు ధరణి పోర్టలే నిదర్శనమన్నారు. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమాడులో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో సహచర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ అత్యంత పారదర్శకంగా భూభారతి చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. కొత్త చట్టాలపై రైతులకు అవగాహన కల్పిస్తూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ ఆవిర్భావం జూన్ 2 రోజున భూ భారతి చట్టం అమల్లోకి వచ్చింది. భూ సమస్యలను లేకుండా చేసేందుకు రేవంత్ సర్కార్ చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా నేటి నుంచి ఈ నెల 20 వరకు అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. భూ భారతి చట్టం చరిత్రాత్మకం అని అన్నారు. భూ సంస్కరణలు తెచ్చింది మొదట కాంగ్రెస్ పార్టీనే అని గుర్తు చేశారు. మొదటి చట్టం కాంగ్రెస్ దే.. రెండో చట్టం కూడా కాంగ్రెస్ పార్టీ చేసిందేనని స్పష్టం చేశారు. భూ సంస్కరణల చట్టం కూడా కాంగ్రెస్ తీసుకుని వచ్చిందని తెలిపారు. 2020 లో బీఆర్ఎస్ ధరణి చట్టాన్ని తీసుకొచ్చింది. ధరణి చట్టంతోనే సమస్యలు వచ్చాయన్నారు. కాంగ్రెస్ చట్టాలు రైతులకు మేలు చేస్తే.. బీఆర్ఎస్ చట్టాలు ప్రజలకు ఇక్కట్లను తెచ్చాయన్నారు. ధరణిలో కరెక్షన్ చేయడానికి కూడా అవకాశం లేకుండా చట్టం చేశారన్నారు. ధరణికి తాళం వేసుకుని కూర్చున్నారు..భూములు కబ్జా చేసి అక్రమాలకు పాల్పడి వాటిని మార్చకుండా చేసేందుకు ధరణికి తాళం వేసేశారు ఆనాటి పెద్దలు అని మండిపడ్డారు. అనాడు బూర్గుల రామకృష్ణ రావు గురించి ఎలా చెబుతామో నేడు పొంగులేటి గురించి కూడా అలా చెప్పుకోవాల్సి ఉంటుంది. గతంలో భూమికి పన్ను కట్టేవాళ్ళము. నేడు అది లేకుండా పోయింది. గతంలో జమాబంది వుండడం ద్వారా వివాదాలకు ఆస్కారం లేకుండా పోయింది. అసైన్ మెంట్ కమిటీలు లేకపోవడం వల్ల నష్టం కూడా జరిగిందని వెల్లడించారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి వల్ల భూసమస్యలు పరిష్కారం కాలేదని కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతిని తీసుకొచ్చింది. భూ సమస్యలు లేని తెలంగాణ కోస ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రైతుల భూ సమస్యలు తీర్చాలని భావిస్తోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి ఆర్వోఆర్ యాక్ట్ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి వచ్చింది. నేటి నుంచి ఈ నెల 20 వరకు అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించదని భట్టి అన్నారు. భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించాలని ఆదేశాలు జారీ చేసింది. మానవీయ కోణంలో భూసమస్యలను పరిష్కరించాలని కోరింది. ప్రజల వద్దకే రెవెన్యూ అనే నినాదంతో అన్నీ రెవెన్యూ గ్రామాలకు తహశీల్దార్ తో కూడిన బృందం వెళ్లనుంది. ఆయా గ్రామాల్లో భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి పరిష్కరించ నున్నారు. మండలాల వారిగా రెవెన్యూ సదస్సుల షెడ్యూల్ ని ప్రకటించి ఏ రోజున ఏ గ్రామంలో సదస్సు జరుగుతుందనేది ప్రజలకు తెలిసేలా ప్రచారం చేస్తున్నారు. భూ భారతి చట్టం ద్వారా ధరణిలో పరిష్కారం కాని సాదా బైనామా, మిస్సింగ్ సర్వే నంబర్, రైతు వివరాలల్లో తప్పులు, డిజిటల్ సిగ్నిచర్ పెండింగ్, అసైన్డ్ టు పట్టా క్లాసిఫికేషన్, ప్రోహిబిటెడ్ జాబితా మార్పు, సక్సెషన్, పెండింగ్ మ్యుటేషన్, భూసేకరణ సమస్యలు, ఫారెస్ట్, ఇరిగేషన్, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ల మధ్య డిస్ప్యూట్ ఉన్న భూముల మార్పు, తదితర అంశాల కోసం భూ భారతి ఆర్వోఆర్ చట్టాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందని వివరించారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని గుర్తు చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మనుషులకు ఆధార్ లాగే భూములకు త్వరలో భూధార్‌ను తీసుకొస్తామని చెప్పారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భూభారతి చట్టం తెచ్చామన్నారు. లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమించి భూములను సర్వే చేయిస్తామని తెలిపారు. గ్రామాల్లో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి 3,500 మంది రెవెన్యూ అధికారులను నియమిస్తున్నామని పొంగులేటి చెప్పారు. మరో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే విప్లవాత్మక చట్టాన్ని తమ ప్రభుత్వం తెచ్చిందన్నారు. దశాబ్దాలుగా ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెచ్చినా.. భూముల సమస్యలు పరిష్కారం కాలేదని చెప్పారు. భూభారతితో రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. దేశంలోనే తెలంగాణను అగ్రభాగంలో నిలపాలన్నదే తమ లక్ష్యమని, ప్రజలు ఇచ్చిన శక్తి, ధైర్యంతో ముందుకు వెళుతున్నామని మంత్రి వ్యాఖ్యానించారు. రెవెన్యూ శాఖలో ఉన్న ఇబ్బందులు కష్టాలు ఈ భూ భారతి చట్టంతో పరిష్కారం అవుతాయని ఆయన అన్నారు. భూ సమస్యలన్నింటికీ భూ భారతి శాశ్వత పరిష్కారమని అన్నారు. అసాధ్యమైన వ్యవస్థలను సరిదిద్దుకుంటూనే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. గత పాలకుల హయాంలో ఆర్థిక విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని చక్కదిద్దుకుంటూనే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు.

## అమెరికాలో ఇబ్బంది పడితే చెప్పండి

(మొదటి పేజీ తరువాయి)

ప్రతీ ఒక్క విద్యార్థి అవగాహన చేసుకోవాలన్నారు. అమెరికా లోని డాలస్ పర్యటనలో ఉన్న కేటీఆర్.. యూని వర్సిటీ ఆఫ్ టెక్సాస్ డల్లాస్‌లో చదువుకుంటున్న విద్యార్థులతో మాట్లాడారు. వర్సిటీ విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. కేవలం ఉద్యోగాల కోసం మాత్రమే కాకుండా సమాజంలో, ప్రపంచంలో మంచి మార్పు తీసుకువచ్చే దిశగా ప్రయత్నం చేయాలని విద్యార్థులకు సూచించారు. ప్రపంచవ్యాప్తంగా గొప్ప ఆవిష్కరణలు వస్తున్నాయన్న కేటీఆర్, ఇన్నోవేషన్ రంగంలో ప్రపంచ దేశాలతో భారత్ పోటీపడి రాణించాల్సిన అవసరం ఉందన్నారు. అమెరికాలోని ఉన్నత విద్యా సంస్థల్లో చదువుతున్న భారతీయ విద్యార్థులు నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలన్నారు. రిస్కు తీసుకున్నప్పుడు మాత్రమే కలలు సాకారం అవుతాయి అనడానికి కేసీఆర్ జీవితమే సాక్ష్యమని చెప్పారు. అమెరికా పోవాలన్నా, చదువు కోవాలన్నా ఎన్నో వ్యయ ప్రయాసలకు గురయ్యే వాళ్లమన్న కేటీఆర్.. ప్రపంచం వేగంగా మారిపోయి ఇప్పుడు అనేక సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయని చెప్పారు. దాంతోపాటే అమెరికా విద్య కూడా అనేక మందికి అందుబాటులోకి వచ్చిందన్నారు. కేవలం ర్యాంకుల కోసమో, గ్రేడ్ల కోసమో కాకుండా జీవితంలో సాధించాల్సిన ప్రధాన లక్ష్యాలపై దృష్టి పెట్టాలని సూచించారు. చూస్తుండగానే మనిషి జీవితంలో 50 ఏండ్లు పూర్తవుతాయని ఇంత స్వల్ప కాలంలోనే తమ కలలు, ఆకాంక్షలను అందిపుచ్చుకోవాలన్నారు. లక్ష్యం వైపు సాగే క్రమంలో అవరోధాలు ఎదురైనా, మనతోనే ఉన్న వ్యక్తులు వెనక్కి లాగినా నిబద్ధతతో ముందుకు పోవాలని చెప్పారు. రాజకీయాల్లో చిన్న వయసుగా పరిగణించే నాలుగు పదుల వయసులో పదవులను త్యాగం చేశారని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు– కోసం ఉద్యమం మొదలుపెట్టిన రోజు అనేకమంది ఆయనను అవహేళన చేశారని తెలిపారు. కానీ 14 సంవత్సరాల నిరంతర పోరాటం తర్వాత ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నప్పుడు సమాజంలోని ప్రతి ఒక్కరు కేసీఆర్‌పై ప్రశంసల కురిపించారని చెప్పారు. అమెరికాలో చదువుకుని ఇండియాకి తిరిగి వచ్చి కంపెనీలు ప్రారంభించాలని విద్యార్థులను కోరారు. మనదేశంలో ఎన్నో సవాళ్లు ఉన్నప్పటికీ అనేక అవకాశాలు కూడా ఉన్న విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. మేథోవలస (ఇసశ ఉసశ) మన దేశానికి పెను సవాలుగా మారిందని చెప్పారు. దేశాభివృద్ధిలో, తెలంగాణ అభివృద్ధిలో విదేశాల్లో చదువుకుంటున్న యువత భాగం కావాలని పిలుపునిచ్చారు. ఇకపోతే అక్కడ తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. దీనిలో భాగంగా డాలస్‌లో అమెరికాలోనే అతి పెద్దదైన మహాత్మాగాంధీ విగ్రహాన్ని సందర్శించారు. అక్కడ పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ అహింస, సత్యాగ్రహమే ఆయుధాలుగా భారతీయులందరినీ గాంధీ సమాయత్తం చేశారన్నారు. బ్రిటిష్ బానిస సంకెళ్ల నుంచి దేశాన్ని విడిపించి స్వాతంత్య్రం తీసుకొచ్చేందుకు కృషి చేశారని కొనియాడారు. అందుకే ప్రపంచ వ్యాప్తంగా నేటికీ గాంధీని ప్రశంసిస్తూనే ఉంటారని చెప్పారు. అలాంటి విశ్వనాయకుడి విగ్రహాన్ని ఇంత పెద్ద ఎత్తున డాలస్‌లో నెలకొల్పడంలో మహాత్మాగాంధీ మెమోరియల్ ఆఫ్ నార్త్ టెక్సాస్ వ్యవస్థాపక అధ్యక్షులు డా.ప్రసాద్ తోటకూర, కార్యవర్గ సభ్యుల కృషిని కేటీఆర్ అభినందించారు. అనంతరం ఆ సంఘం వ్యవస్థాపక కార్యదర్శి రావు కల్వాల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకు, దశాబ్దకాలం పాటు రాష్ట్ర అభివృద్ధికి మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్, వారి కుటుంబసభ్యులు చేసిన కృషి, త్యాగాలను రాష్ట్ర ప్రజలు ఎన్నటికీ మరువలేరని చెప్పారు. గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసం కేసీఆర్ మార్గనిర్దేశరలో కేటీఆర్ ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. కేసీఆర్ విజన్ తెలంగాణకు ఒక గళాన్ని ఇచ్చిందన్నారు. డా.ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ అమెరికాలో అతి పెద్దదైన గాంధీ స్మారకస్థలిని నిర్మించి 10 సంవత్సరాలు పూర్తయిందన్నారు. ఈ నిర్మాణం ప్రవాస భారతీయుల సమష్టి కృషి, ఐకమత్యానికి నిదర్శనమని చెప్పారు. దీన్ని సాకారం చేసేందుకు అనుమతులు ఇచ్చిన నగర అధికారులు, దాతలు, కార్యవర్గ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రాంతాలు, పార్టీలకు అతీతంగా డాలస్ సందర్శనకు వచ్చినవారు ఈ గాంధీ స్మారకస్థలిని సందర్శిస్తూనే ఉన్నారని చెప్పారు. అనంతరం కేటీ–ఆర్‌ను బోర్డు సభ్యులు రావు కల్వాల, బీఎన్ రావు, తైయాబ్ కుండావాలా, మురళి వెన్నం, రాజేంద్ర వంకావాలా, అనంత్ మల్లవరపు, వినోద్ ఉప్పు, షబ్నం మాడ్గిల్‌తో కలిసి డా.ప్రసాద్ తోటకూర ఘనంగా సన్మానించారు. వందలాది ప్రవాస భారతీయులు హాజరయ్యారు.

## బనకచర్ల ప్రాజెక్ట్ మాకు సమ్మతంకాదు

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ అంశాన్ని ఇప్పటికే కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ దృష్టికి తీసుకు వెళ్లి.. మాట్లాడామన్నారు. ఈ ప్రాజెక్ట్ నిర్మించ కుండా అడ్డుకోవాలని ఆయన్ని కోరామని చెప్పారు. అలాగే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అభ్యంతరాలపై ఇప్పటికే కేంద్రానికి తెలియజేశామన్నారు. ఆ క్రమంలో గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు, కేంద్ర జల్‌శక్తి మంత్రికి లేఖలు రాసినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అడ్డుకోవడానికి ఇంకా ఎలాంటి ప్రయత్నాలు చేయాలో అవన్నీ చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గోదావరి నదికి వరద పోటెత్తే క్రమంలో నీరు సముద్రం పాలవుతుంది. ఈ నేపథ్యంలో ఆ నీటిని ప్రజా ప్రయోజనాల కోసం మళ్లించాలని ఏపీలోని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. అందులోభాగంగా బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణం ద్వారా ఆ వరద నీటిని రాయలసీమతోపాటు ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు మళ్లించాలని భావించింది. తద్వారా తాగు, సాగు నీటి అవసరాలు తీర్చవచ్చని చెప్పింది. ఆ క్రమంలో ఈ ప్రాజెక్ట్ నిర్మాణంపై కేంద్రంతో ఇప్పటికే సీఎం చంద్రబాబు నాయుడు చర్చించారు. అలాగే ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల కలిగే లాభాలను సైతం కేంద్రానికి లేఖ ద్వారా సీఎం చంద్రబాబు వివరించారు. ఈ నేపథ్యంలో జూన్ 2వ తేదీన న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శితోపాటు– ఆ శాఖ ఉన్నతాధికారులతో ఏపీ జలవనరులు శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్, ఏపీ ప్రభుత్వ నీటి సలహదారు వెంకటేశ్వరరావు సమావేశమయ్యారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణం గురించి కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శికి ఏపీ అధికారులు సోదాహరణగా వివరించారు. ఈ సందర్భంగా ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల తెలంగాణకు ఏమైనా నష్టం జరిగే అవకాశముందా అనే విషయాన్ని కేంద్ర ఆర్థిక శాఖ అధికారులు.. ఏపీ అధికారులను ప్రశ్నించగా.. వాటికి సైతం రాష్ట్ర అధికారులు స్పష్టమైన వివరణ ఇచ్చినట్లు– తెలుస్తుంది. ఈ బనకచర్ల ప్రాజెక్ట్‌ను ఏపీ ప్రభుత్వం రూ. 81 వేల కోట్లతో నిర్మించ తలపెట్టిన సంగతి తెలిసిందే. మరోవైపు బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణంపై ఇప్పటికే బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కె. కవిత అభ్యంతరం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్ట్‌ను ఏపీ నిర్మిస్తుందని ఆమె ఇటీవల మీడియాలో మాట్లాడుతూ గుర్తు చేశారు. ఈ అంశంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పందించడం లేదన్నారు.

## రేపు తెలంగాణ కేబినేట్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం కీలక నిర్ణయాలకు వేదిక కానుంది. ఈ సమావేశంలో పలు ముఖ్య అంశాలపై చర్చ జరగనుంది. ముఖ్యంగా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ ఇచ్చిన నివేదికపై ఈ సమావేశంలో విశ్లేషణ జరగనుంది. పాత పింఛన్ విధానం, ప్రమోషన్లు, బదిలీలు, ఖాళీల భర్తీ తదితర అంశాలపై తీసుకునే నిర్ణయాల కోసం ఇది కీలకంగా మారింది. వివాదాస్పదంగా మారిన కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇటీవల నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ, విజిలెన్స్ విభాగాలు సమర్పించిన నివేదికలపై కేబినెట్‌లో చర్చించనున్నారు. లోపాల పరిశీలన, బాధ్యుల నిర్ధారణ, తదుపరి చర్యలపై మంత్రివర్గం నిర్ణయాలు తీసుకునే అవకాశముంది. యువత కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'రాజీవ్ యువ వికాసం' పథకం అమలు అంశంపై కూడ కేబినెట్ చర్చించనుంది. ఇందులో భాగంగా యువతకు శిక్షణ, ఉపాధి అవకాశాలు, స్కిల్లింగ్ కేంద్రాల ఏర్పాటు– వంటి అంశాలు చర్చకు రానున్నాయి. ఈ సమావేశం ద్వారా రాష్ట్ర పరిపాలనలో కీలక మలుపులు వచ్చే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా, ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన అంశాల్లో సానుకూల నిర్ణయాలు తీసుకునే సూచనలు కనిపిస్తున్నాయి.

## జర్నలిస్ట్ నోముల రవీందర్ రెడ్డిని పరామర్శించిన టీజేయూ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 03:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన టీజేయూ మండల గౌరవ అధ్యక్షులు , జర్నలిస్ట్ నోముల రవీందర్ రెడ్డి తండ్రి అయినా నోముల సీతా రామ్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులయ్యారు. విషయం తెలుసుకున్న తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా మంగళవారం రోజున జర్నలిస్ట్ నోముల రవీందర్ రెడ్డి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఆయన వెంట తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కార్యదర్శి గుర్రాల నాగరాజు,ఉపాధ్యక్షులు గుర్రం మల్లేష్ , రాష్ట్ర నాయకులు సుక్క అశోక్,టీజేయూ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## నిరాశ్రయుడు అయిన వెంకటయ్య కుటుంబానికి అండగా నిలిచి సహృదయాన్ని చాటుకున్న కొప్పుల హరీదీప్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 03:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం సింగారం గ్రామంలో సోమవారం రోజున అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయి నిరాశ్రయుడు అయిన వెంకటయ్య కుటుంబానికి మాజీ ప్రభుత్వ విప్ తాజామాజీ శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆశీస్సులతో 50,000 రూ.లు ఆర్థిక సాయం చేసి అండగా నిలిచిన కేహేచ్ఛ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి. ప్రమాదవశాత్తు జరిగిన ఇంటి అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన మందుల వెంకటయ్య కుటుంబానికి కేహేచ్ఛ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి నేనున్నాను అంటూ తన కేహేచ్ఛ్ఆర్ ఫౌండేషన్ తరపున 50 వేల రూ.ల నగదు నిత్యావసర సరుకులు అందచేసి తన మంచి మనస్సును చాటుకున్న హరిదీప్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబ సభ్యులు మరియు స్థానికులు.

## బీబీనగర్ మండలం మహాదేవపూర్ గ్రామంలో భూభారతీ రెవెన్యూ సదస్సు

**● పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 03:** యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం మహాదేవపూర్ గ్రామంలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో పాల్గొన్న భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, జిల్లా నాయకులు పటోళ్ల శ్యామ్ గౌడ్, మండల అధ్యక్షులు సురగంటి సత్తిరెడ్డి, మాజీ ఎంపిటిసి బీబీనగర్ గోలి నరేందర్ రెడ్డి, బీబీనగర్ పట్టణ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్, మహాదేవపూర్ గ్రామ సీనియర్ నాయకులు దండం ప్రభాకర్, దేవాలయ కమిటీ చైర్మన్ శివారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు గాండ్ల రమేష్, మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మండల సీనియర్ నాయకులు, వివిధ సంఘాల అధ్యక్షులు, గ్రామ ప్రజలు, మొదలగువారు పాల్గొన్నారు.


## పంట అవసరాలకు సరిపడా పెట్టుబడులను ప్రభుత్వమే అందించాలి

**● నకిలీ విత్తనాలు ఎరువులు పురుగుల మందులను అరికట్టాలి: ఏఐకేఎంఎస్**

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 03:** తొలకరి వ్యవసాయం 15 రోజుల ముందే ప్రారంభమైనప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నేటి వరకు రైతాంగానికి విత్తనాలు ఎరువులను సరఫరా చేయడం,సకాలంలో పంట రుణాలను ప్రభుత్వ బ్యాంకుల ద్వారా సరిపడా అందజేయడంలో, రైతు భరోసా నిధులను విడుదల చేయడంలో అఖిల భారత రైతు కూలీ సంఘం(ఏ ఐ కే ఎం ఎస్)తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి విమర్శించారు. మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండల తహశీల్దార్ కార్యాలయం ముందు అఖిల భారత రైతుకూలీ సంఘం (ఏ ఐ కే ఎం ఎస్)ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయినప్పటికీ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నేటికీ రైతులకు కావల్సిన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు సరఫరా చేయకపోవడం,ప్రైవేట్ కంపెనీలు తమ ఆధీనంలో కల్తీ విత్తనాలు, ఎరువులు పురుగు మందులు విచ్చలవిడిగా నిల్వచేసుకొని రైతులను మోసం చేయడానికి పూనుకుంటుంటే వాటి నివారణ కోసం ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. రైతులకు అన్ని రకాల పంటలకు సంబంధించిన బీమా సౌకర్యం కల్పించాలని కౌలు, పోడు రైతులకు కూడా వర్తింపజేయాలని, లైసెన్సు లేని వ్యాపారులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నకిలీ విత్తనాలతో జరిగే పంట నష్టాలకు ఆయా కంపెనీలే బాధ్యత వహిస్తూ నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా,డివిజన్ నాయకులు మామిడాల సోమయ్య, ఇక్కిరి సహదేవ్, రేగు శ్రీశైలం,మామిడాల బాల మల్లేష్,గడ్డం మంకయ్య, ఎర్ర మల్లేష్, ఉచ్చంతల మల్లేష్, బుగ్గ నర్సింహులు, చిరబోయిన కొమురయ్య, దయ్యాల సిద్దులు, బుగ్గ కొమురయ్య, తలారి వెంకటేష్, బరిగే రాములు, కొజిగా వీరయ్య, పైస రాందాసు,బౌకని బిక్ష పతి, కర్రె కిష్టయ్య, జూకంటి చంద్రయ్య, ఏమ్మ బీరప్ప, తదితరులు పాల్గొన్నారు.




# ఈశ్వరుడి లీల అపారమైనది



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 03:** ఈశ్వరుడి లీల అపారమైనది మనిషి శరీరంలోని వేళ్లపై ఉన్న చర్మం మీద రేఖలు రూపు దిద్దుకోవడం, శిశువు తల్లిగర్భంలో సుమారు నాలుగు నెలల వయసు ఉన్నప్పుడే ప్రారంభమవుతుంది. ఆ సమయంలో ఈ రేఖలు మాంసంపై జాలంలా...అంటే వలయంలా ఏర్పడతాయి. ఈ రేఖల ఏర్పాటుకు సమాచారం డిఎన్ఎ ద్వారా లభిస్తుంది. కానీ ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఈ రేఖలు ఎటువంటి పరిస్థితుల్లోనూ ఆ శిశువు తల్లి లేదా తండ్రి లేదా ప్రపంచంలోని ఏ ఇతర వ్యక్తితోనూ సరిపోవు. ఈ రేఖలను సృష్టించేవాడు కూడా అంతే ప్రత్యేకమైన పరమాత్మనే, ఎందుకంటే ఈ లోకంలో ఉన్నవారి, ఇంకా ఈ లోకంలో లేనివారి చేతి,నుదుటి రేఖలను కూడా ఆయన రూపకల్పన చేస్తాడు, వాటి ప్రతి ఒక్క డిజైన్‌ను గుర్తుంచుకుంటాడు. కాబట్టి ప్రతిసారి ఆయన తన వేళ్లపై కొత్త రకమైన రూపాన్ని ఏర్పాటు చేస్తూ తన అద్భుతాన్ని చూపిస్తాడు. ఆశ్చర్యకరంగా, వేళ్ల రేఖలు కాలిపోవడం, గాయపడడం లేదా ఏదైనా కారణంగా నాశనం కావడం జరిగినా, అవి మళ్లీ అదే నిర్మాణంతో తిరిగి వస్తాయి ౹ అందులో ఒక చుక్క కూడా భిన్నంగా ఉండదు. ఈ సమస్తాన్ని నిర్వహిస్తున్న ఒక అద్భుతమైన శక్తి ఉంది, అదే ఈ ప్రపంచాన్ని నడుపుతోంది. ఆ పరమాత్మ మొదటగా మన హస్తరేఖలను సృష్టించాడు ౹ ఇవే నేడు మన ఆధార్ కార్డు రూపంలో మన గుర్తింపుకి ఆధారంగా మారాయి...అతడే శక్తిశాలి భగవాన్...అతడే పరమేశ్వరుడు... అతడే సూక్ష్మంలో సూక్ష్మమైనవాడు, అనంతంలో అనంతమైన బ్రహ్మాండం. ఎప్పుడూ ఆ పరమేశ్వరుడిపై విశ్వాసం ఉంచండి... శ్వాస పోయినా ఆ విశ్వాసం పోకూడదు.

## జూన్ 9,10,11 తేదీలలో యాదగిరిగుట్టలో జరుగుతున్న సిపిఎం పార్టీ రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

**● వేముల భిక్షం సిపిఎం మండల కార్యదర్శి వేముల భిక్షం**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 03:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఈ నెల 9 10 11 తేదీలలో యాదగిరిగుట్ట పట్టణంలో జరుగుతున్న సిపిఎం పార్టీ రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వేముల భిక్షం కార్యకర్తలను కోరారు. ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో శివాజీ విగ్రహం వద్ద ఆహ్వానాలను మండల కమిటీ సభ్యులకు శాఖ కార్యదర్శులకు అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో పరిపాలిస్తున్న ప్రభుత్వాలు ప్రజా సమస్యలను విస్మరించి ఉన్నత వర్గాలకు కార్పొరేట్ సంస్థలకు లాభం చేకూరేలా తమ విధానాలను అనుసరిస్తున్నాయి అని నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో తగిన శ్రద్ధ చూపకపోవడంతో ప్రజలు తీవ్ర నిరాశలో ఉన్నారని ఈ సందర్భంలో సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సర్వే చేసి వాటి పరిష్కారం కోసం ఆందోళనలు ఉధృతం చేయాల్సిన అవసరం ఉన్నదని ప్రభుత్వాలు ప్రజలు చైతన్యవంతమై తిరుగబడే పరిస్థితి వచ్చినప్పుడే వారికి సమస్యలపై భయం ఉంటుందని ఆ చైతన్యాన్ని ప్రజలకు కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు రచ్చ గోవర్ధను,గొర్ల కాపరి సంఘం జిల్లా అధ్యక్షులు మధ్యపు రాజు, మండల కమిటీ సభ్యులు తుమ్మల సత్యనారాయణ రెడ్డి, సామ శ్రీనివాస్ రెడ్డి, బీరప్ప,తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**● రామన్నపేట తాసిల్దార్ లాల్ బహదూర్**



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 3:** భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న మండలంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ లాల్ బహదూర్ అన్నారు. మంగళవారం మండలంలోని బోగారం గ్రామంలో నిర్వహిస్తున్న నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులు ఆయన పాల్గొని మాట్లాడారు. భూ భారతి చట్టంపై అవగాహన కల్పించి, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సుల్లో భూ రికార్డులలో పేరు తప్పులు, విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూసమస్యలు, సర్వేనంబర్ మిస్సింగ్, పట్టా పాస్‌బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట– బిలో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించి భూభారతి కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం ప్రకారం అధికారుల క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువులోపు పరిష్కరించడం జరుగు తుందని తెలిపారు. వివిధ కారణాల వల్ల రెవెన్యూ సదస్సులో అర్జీలు సమర్పించే అవకాశం లభించని వారు తరువాత కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, అధికారులు అందుబాటులో ఉండి అర్జీలు స్వీక రిస్తారని తెలిపారు. ధరణి పోర్టల్ ద్వారా ఆన్ లైన్ లో కూడా అప్లై చేసుకోవచ్చన్నారు. రెవెన్యూ సదస్సుల్లో ప్రభుత్వపరంగా నిర్ణీ త ప్రొఫార్మాలో ప్రింట్ చేసిన దరఖాస్తు లను అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శోభ, సీనియర్ నాయకులు గాలయ్య, సిబ్బంది స్రవంతి, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.





## దుర్గామాత వార్షికోత్సవానికి రూ., 50516లు అందచేసిన ఆలేరు పట్టణ వైశ్య సంఘం

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్03:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలో దుర్గామాత పదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆలేరు పట్టణ వైశ్య సంఘం ఆధ్వర్యంలో 50,516/–ల రూపాయలు ఆలయ కమిటీ అధ్యక్షులు కొలుపుల హరినాథ్ కి అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు బేతి రాములు, నీలం వెంకటస్వామి, తునికి దశరథ, శిఖరం శ్రీనివాస్, వైశ్య సంఘ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## మోడీకి దండం పెడుతున్న ముసలవ్వ



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 03:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల పరిధిలో మంగళవారం రోజున గ్రామాల అభివృద్ధి పేద ప్రజల ఆకలి తీర్చేది కేంద్ర ప్రభుత్వమే పేద ప్రజలకు ఇబ్బంది కలగకుండా రాబోయే వర్షాకాలాన్నీ దృష్టిలో పెట్టుకొని ఒకే సారి 3 నెలల రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్న కేంద్రంలో ఉన్న మోదీ ప్రభుత్వం పెద ప్రజలకు సన్న బియ్యం అందడంతో ఆనందంలో మోదీ చిత్ర పటానికి దండం పెడుతున్న ముసలవ్వ.గుర్తు తెలియని ఒక్క బాటసారి దృష్టిలో పడటంతో సేల్ ఫోన్ కేమెరాలో క్లిక్ మని బందించిన ముసలవ్వ ఫోటో .

## 6న జిల్లాకు సీఎం వస్తున్నందున సభ స్థలం పరిశీలించిన ఎమ్మెల్యేలు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 03:** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం తిరుమలాపూర్ గ్రామం వద్ద ఈనెల ఆరవ తారీఖున ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వస్తున్న తరుణంలో శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మరియు భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి,జిల్లా కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, జిల్లా అదనపు(రెవెన్యూ) కలెక్టర్ వీరారెడ్డి, సభ స్థలాన్ని పరిశీలించి మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, రాష్ట్ర నాయకులు, తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి భూభారతి సదస్సులు

**- ప్రారంభించిన స్థానిక తహసీల్దార్ మహేందర్**

**తొలి అక్షరం/పెద్దవంగర జూన్ 3:** మండలంకేంద్రంలోని పోచా రం గ్రామపంచాయతీలొ జరిగిన భూభారతి సదస్సు కార్యక్రమం లొ పాల్గొన్న తహసీల్దార్ మహేందర్ మాట్లాడుతూ నేటినుంచి అనగా 3వ తారీకు బొమ్మకల్. కోరిపెల్లి. వడ్డెకొతపెల్లి. చిట్యాల. గంట్లకుంట్ల. పోచంపెల్లి. అవుతాపురం. చిన్నావంగర. పెద్దవంగర గ్రామాలలో 16వ తారీకు వరకు నూతన రెవిన్యూ చట్టం అమలులొ భాగముగా రెవిన్యూ సదస్సులు ప్రజలవద్దకే రెవిన్యూ అధికారులు వచ్చి రెవిన్యూ వ్యవస్థ లొ లోపాలు సరిచేస్తూ సదస్సులో ప్రజల నుండి వచ్చిన భూ సమస్యలపై దరఖాస్తు ల స్వీకరణ చేసుకొని తక్షణమే సమస్యలు పరిష్కారం చేస్తాము అన్నారు ఈ కార్యక్రమంలొ ఆర్ ఐ లస్కర్ స్పెషల్ ఆఫీసర్ కార్యదర్శి లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



## బిక్షమయ్య గౌడ్ యువసేన అధ్యక్షుడు కూతురు జన్మదినం

**- ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య గౌడ్**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 03:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మరియు పట్టణం మంగళవారం రోజున ఆలేరు పట్టణ భిక్షమయ్యగౌడ్ యువసేన అధ్యక్షుడు ఎండి గోరెమియ కూతురు జన్మదినోత్సవం. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.

## కేహేచ్ఛ్ఆర్ ఫౌండేషన్ తరుపున మృతుల కుంటుంబాలకు ఆర్ధిక సహాయం




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో,జూన్ 03:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఖప్రాయపల్లి గ్రామంలో రాత్రి అనారోగ్యంతో మృతిచెందిన కొత్త సత్తిరెడ్డి, కురేంద జ్ఞానేశ్వర్ కుటుంబాలను బిఆరెస్ పార్టీ గ్రామశాఖ పరామర్శించి కేహేచ్ఛ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో 10,000 వేల రూపాయలను రెండు కుటుంబాలకు చెరొక 5000/- ఆర్థిక సహాయం అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆరెస్ గ్రామశాఖ అధ్యక్షులు కొంగరి మైసయ్య, ప్రధాన కార్యదర్శి గదగాని ముత్యం బీయారెస్వి జిల్లా కో ఆర్డినేటర్ దేవరపల్లి ప్రవీణ్ రెడ్డి,జిల్లా నాయకులు కాంభోజు భానుప్రకాష్, నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి నూనెముంతల విజయ్ కుమార్, మాజీ ఉప సర్పంచ్ రషీద్,దోనాల వీరారెడ్డి ఆకిరెడ్డి శ్రవణ్, పోరెండ్ల శెట్టియ్య, చింతల వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు మైనార్టీ నాయకుడు అష్షుకి పెళ్లి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 03:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రానికి చెందిన మైనార్టీ నాయకుడు అష్షుకి పెళ్ళి శుభాకాంక్షలు తెలిపిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్. ఆలేరు మున్సిపల్ మాజీ చైర్మన్ వసం శంకరయ్య, ఆలేరు టౌన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుట్ట మల్లేష్, మొరిగాడి వెంకటేష్, మాజీ ఆర్టిఏ నెంబర్ ప్రాంతం కృష్ణ, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పత్తి వెంకటేష్, జింకల రామకృష్ణ, రమణారెడ్డి, హరికృష్ణ, మూర్తల సంతోష్ రెడ్డి, ఫ యాజ్, గోరేమియా, సీసా ప్రవీణ్, సాయి నవీన్‌లు పాల్గొన్నారు.

## నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలి



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 3:** సుదీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి కోసం పాటుపడుతున్న తనకు ప్రభుత్వ నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలని రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన పిసిసి నాయకుడు శ్రీ భావన ఋషి హౌసింగ్ సొసైటీ కార్యదర్శి పున్నా రమేష్ పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను మంగళవారం గాంధీభవన్లో కలిసి వినతి పత్రం సమర్పించారు. వినతిపత్రం వెంట మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే వేముల వీరేశం మద్దతు లేఖలను అందజేశారు విద్యార్థి దశ నుండి కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేశానని పార్టీ కష్ట కాలంలో పార్టీ శ్రేణులకు వెన్నుదన్నుగా నిలిచి పార్టీ అభ్యున్నతికి తనవంతు ప్రయత్నం చేశానని పిసిసి అధ్యక్షుడికి వివరించారు.

## ఘనంగా మాజీ ఎంపీపీ చిట్టెడి జనార్దన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 03:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం అరూరు గ్రామంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అరూరు డెవలప్మెంట్ కమిటీ చైర్ పర్సన్ సిఎన్ రెడ్డి, వలిగొండ మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనక చారి, జిల్లానాయకులు తుమ్మల శ్రీనివాసు,బండారు నరసింహారెడ్డి, అరూరు గౌడ సంఘం అధ్యక్షుడు కళ్లెం బాల శంకర్ గౌడ్, సింగల్ విండోడైరెక్టర్ ఆవుల స్వామి యాదవ్, మచ్చగిరి గుట్ట డైరెక్టర్ బండి రవికుమార్,ఆవుల సత్యనారాయణ ,చిట్టిడ్డి దామోదర్ రెడ్డి, మాజీ సర్పంచ్ జీనుకాల దానెయ్య,పోలేపాక చెమేయ్య,పోలపాక చంద్రయ్య, బైకాన్ని ముత్యాలు,మర్రి అశోక్, ఓరుగంటి రామచందర్, చిట్టేడి శ్రీనివాస్ రెడ్డి, జక్కిడి జంగారెడ్డి, పెద్దిటి రంగారెడ్డి, రెబాస్ రామకృష్ణ, బోళ్ల లింగస్వామి,జీనుకల రమేష్, జీనుకాల ఉదేష్, జినకల్ అశోక్,పెద్ద సంఖ్యలో మండల గ్రామ యువకులు ప్రజలు పాల్గొనీ ఘనంగా సన్మానించారు.

## నాణ్యమైన విత్తనం... రైతన్నకు నేస్తం: విత్తు కొద్దీ పంట



**తొలి అక్షరం/పెద్దవంగర జూన్ 3:** మండలం లోని రైతు వేదికలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు హన్మాండ్ల యశస్విని రెడ్డి పాల్గొని ముగ్గురు రైతులకు విత్తనాలను పంచడం జరిగింది. నాణ్యమైన విత్తనాన్ని రైతులు సాగు చేసి తదుపరి పంట ద్వారా ఉత్పత్తి అయిన విత్తనాన్ని తోటి రైతు సోదరులందరికీ తక్కువ ధరకే అందజేయాలి. ఎంపిక చేయబడిన రైతులకు వితనోత్పత్తిపై ఎప్పటికప్పుడు వ్యవసాయ శాస్త్రవేత్తల ద్వారా సలహాలు సూచనలు ఇవ్వబడతాయి అన్నారు ఈ పథకం ద్వారా రానున్న రెండు మూడు సంవత్సరాల్లో ప్రతి గ్రామీణ విత్తన స్వయం సమృద్ధి సాధించడమే కాకుండా తెలంగాణ రాష్ట్రం విత్తన భద్రతలు దేశంలోని మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవాలన్నదే ముఖ్య ఆశయం అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్త డి.అశ్విని రైతులకు అందించిన వరి రకాల గురించి వివరించడం జరిగింది. వరి రకాలు వరంగల్ 44 సిద్ధి,వరంగల్ 1355 వరంగల్ 1246 పెసర ఎం.జి.జి. 385. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గుగులోత్ స్వామి నాయక్ మాట్లాడుతూ ఈ రకాలను వేరే రకాలతో కలిపి సాగు చేయకూడదు. మన శాస్త్రవేత్తలు ఎంతో కష్టపడి తయారు చేసిన మూల విత్తనం ను వృధా కాకుండా అధిక దిగుబడినిచ్చే రకాలను కాపాడుకోవాల్సిన బాధ్యత రైతుల పైన ఉంది.దీన్ని శాస్త్రవేత్తలతో పాటు మండల వ్యవసాయ అధికారి మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు పంటను సందర్శించడం జరుగుతుంది. కాబట్టి రైతులందరూ జాగ్రత్తగా సాగు చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు గడల రాజు, యశస్విని, విశ్వశాంతి, రైతులు తదితరులు పాల్గొన్నారు

## భూభారతిని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**• జెసి సంధ్యారాణి, మొదటిరోజు**

**భూభారతిలో 120 దరఖాస్తుల స్వీకరణ**





**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 3:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూభారతి ఈ భూ భారతి గ్రామ రెవెన్యూ సదస్సులు మంగళవారం నుండి వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో ప్రారంభమైన మొదటి రోజు బొల్లికొండ, పనికర, గ్రామాలలో భూ సమస్యలు ఉన్న రైతులు దరఖాస్తులు అధికారుల సమర్పించారు. పనికర లో 44బొల్లి కొండ లో 75 రైతులు అధికారులకు దరఖాస్తు సమర్పించారు మొత్తం మొదటి రోజు రెండు గ్రామాలలో కలిపి199 దరఖాస్తులు వచ్చాయి ఈ దరఖాస్తులను అధికారులు అంతర్జాలంలో అమలు చేసి వెంటనే జిల్లా అధికారులకు పంపించారు. ఇంకా ఎవరైనా వారి సమస్యల నుంచి దరఖాస్తు ఇవ్వాలనుకుంటే నేరుగా తహసీల్దార్ కార్యాలయంలో ఇవ్వొచ్చని రెవెన్యూ సంస్థ నిర్వాహకులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జూన్ 3 నుండి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించిన ప్రజా పాలన భూభారతి రెవెన్యూ సదస్సును రైతులు సద్వినియోగం చేసుకొని వారి భూ సమస్యలను పరిష్కరించుకోవాలని, వరంగల్ జిల్లా నెక్కొండ మండల పనికర లో జరిగిన భూభారతి రెవెన్యూ సదస్సు సందర్శించిన సందర్భంగా వరంగల్ జిల్లా జాయింట్ కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. సిబ్బంది పనితీరును ఆమె పరిశీలించి పలు సలహాలు, సూచనలు ఇచ్చారు.కార్యక్రమంలో నర్సంపేట ఆర్డీఓ ఉమారాణి, నెక్కొండ తాహసిల్దార్ వేముల రాజకుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ హంస నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దవంగరలో ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ..

**• ఇందిరమ్మ పట్టాల పంపిణీలో భావోద్వేగానికి లోనైన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

**• ఇంత చిన్న వయసులో ఇందిరమ్మ ఇండ్లు, పేదలకు అందించే అవకాశం కల్పించిన నియోజకవర్గ ప్రజలకు, సీఎం రేవంత్ రెడ్డికీ కృతజ్ఞతలు. • పెద్ద బాధ్యతను అప్పగించారు, బాధ్యతగా వ్యవరిస్తా, అందరికి సమన్వయంతో పని చేస్తా**






**తొలి అక్షరం/పెద్దవంగర జూన్ 3:** మండల కేంద్రంలోని రైతు వేదికలో, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నీరు పెదలైన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని లబ్దిదారులకు పట్టాలు అందజేసి కనిరు పెట్టుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ. ఇల్లు అనేది ప్రతి పేద కుటుంబానికి ఒక ఆశ్రయం. తలదాచుకునే చోటు కలగడం ద్వారా. వారి జీవితం లో స్థిరత్వం కలుగుతుంది. ఇందిరమ్మ పథకం ద్వారా ప్రభుత్వం కల్పిస్తున్న ఇండ్ల స్థలాల పట్టాలు ఎంతో మంది పేదలకు భవిష్యత్తులో ఆర్థిక భద్రత కలిగించనున్నాయి అని తెలిపారు. ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. అవసరమైన వారందరికీ ఈ పథక ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.రైతు వేదిక ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు ఎంపీడీఓ వేణుమాధవ్.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్, ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్యనా యకులు, మహిళా నాయకులు గ్రామస్థాయి నేతలు, లబ్దిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.పట్టాలు అందుకున్న లబ్దిదారులు తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. స్వంత ఇల్లు కలగాలని ఎదురుచూస్తున్న తమ కలను నెరవేర్చినందుకు ప్రభుత్వానికి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు.

## రైతు వేదికలో నాణ్యమైన విత్తనం-రైతన్నకు నేస్తం కార్యక్రమం

**• విత్తుకొద్దీ పంట అనే ముఖ్య ఉద్దేశంతో... • ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో...**




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 03:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మ కూరు(ఎం)మండలం మంగళవారం రోజున మండల కేంద్రంలోని రైతు వేదికలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన "నాణ్యమైన విత్తనం– రైతన్నకు నేస్తం "అనే కార్యక్రమం "విత్తు కొద్దీ పంట" అనే ముఖ్య ఉదేశ్యంతో, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రైతు వేదికలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో ప్రతి రెవిన్యూ గ్రామానికి ముగ్గురు రైతులను ఎంపిక చేసి వారికి వరి (కెఎన్ఎం 1638) మరియు పెసర (ఎంజీజీ 385) పంటల యొక్క నాణ్యమైన విత్తనం అందజేయడం జరిగింది. రైతులు ఈ విత్తనాన్ని సాగు చేసి తదుపరి పంట ద్వారా వచ్చిన విత్తనాన్ని తోటి రైతులకు విక్రయించాలి. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ సహాయ అధ్యాపకురాలు డాక్టర్ రజని, మండల వ్యవసాయ అధికారిని పూజ, ఏఈఓలు సరిత, సౌమ్య, క్రాంతి, శ్రీకర్ మరియు రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంది: పీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి

**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 3:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలో నర్సంపేట శాసనసభ్యులు పేదల పెన్నిధి, నర్సంపేట అభివృద్ధి ప్రదాత దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు నెక్కొండ మండలంలోని రెడ్ల వాడ , గొట్లకొండ, మహబూబ్ నాయక్ తండా, పిట్టకాలబోడు తండ గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తలపెట్టిన ప్రతి పేద వాడి సొంతింటి కల ఇందిరమ్మ ఇల్లు ప్రతి పేదవాడికి అందించాలని, దృఢ సంకల్పంతో ప్రతి పేదవాడికి ఇల్లు ఉండాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు లక్షల రూపాయల, ఇందిరమ్మ ఇంటి మంజూరు పత్రాలను పి సి సి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందించడం జరిగింది. మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ , పట్టణ అధ్యక్షులు హరి ప్రసాద్ , ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు లావుడ్య తిరుమల్ చౌహన్, మార్కెట్ డైరెక్టర్ దూదిమెట్ల కొమరయ్య , రావుల మహిపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు ఈదునూరి సాయి కృష్ణ, ఆవుల శ్రీనివాస్ రెడ్లవాడ, గోట్లకొండ, మహబూబ్ నాయక్ తండా గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీ టీసీలు లు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు, నాయకులు, పార్టీ సభ్యులు లబ్ధిదారులు పాల్గొన్నారు.



# కల్తీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందులను అరికట్టాలని, గంధమల ప్రాజెక్టును 3 టీఎంసీలకు పెంచాలి,తాసిల్దార్ ఆఫీస్ ముందు ధర్నా వినతి పత్రం

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 03:** ఖరీఫ్ సీజన్ లో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, కల్తీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందులను అరికట్టాలని, బ్యాంకు రుణాలు ఇవ్వాలని కోరుతూ యాదగిరిగుట్ట మండలం కేంద్రంలలో తహసిల్దార్ కార్యాలయం ముందు ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి మెమోరండం అందజేశారు. ఈ సందర్భంగా ఎఐకెఎంఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కళ్లెపు అడవయ్య , బేజాడి కుమార్ లు పాల్గొని మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైంది. రైతాంగం సాగుకు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్ సీజన్ కు సంబంధించిన రైతాంగ సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ఉంది. వ్యవసాయ శాఖ అధికారులు ఎలాంటి వ్యవసాయ ప్రణాళిక లేకుండా గత ఐదు సంవత్సరాల నుండి కొనసాగిస్తున్నారు. దీనితో రైతాంగం ఏ భూములలో ఏమీ పంటలు వేయాలో తెలియక గందరగోళ పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. అదేవిధంగా మార్కెట్లో నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు ఉండటంతో రైతాంగం కొనుగోలు




చేసి మోసపోతుంది. సంవత్సరంలో కనీసం ఐదు నుండి ఆరు లక్షల ఎకరాల వరకు దిగుబడి తగ్గి నష్టపోతున్నారు. రైతాంగంకు కావలసిన విత్తనాలను 20 శాతం మాత్రమే ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా అందజేస్తుంది. దీనిని ఆసరాగా చేసుకొని ప్రైవేట్, కార్పొరేట్ కంపెనీలు విచ్చలవిడిగా నాణ్యతలేని విత్తనాలను ఉత్పత్తి చేస్తున్న వీటిపై రైతాంగం ఆధారపడుతున్నారు. నాణ్యమైన విత్తనాలను రైతాంగానికి అందించాలని, కల్తీ విత్తనాలను అరికట్టాలని, విత్తనాలపై కార్పొరేట్, బహుళ జాతి కంపెనీల ఆధిపత్యమును అరికట్టాలని తెలియజేస్తున్నాం.2014 నుండి విచ్చలవిడిగా రాజకీయ పార్టీలు రుణమాఫీలా ప్రకటనలు చేయడంతో బ్యాంకులు రైతాంగానికి రుణాలు ఇవ్వడంలో వెనకబడుతున్నాయి.కావున బ్యాంకు రుణాలను ఇవ్వాలని ప్రభుత్వాలు మొరపెట్టుకున్న బ్యాంకులు రుణాలు ఇవ్వడం లేదు. చిన్నా, సన్న కారు రైతులందరితోపాటు భూములు ఉన్న రైతులందరికీ బ్యాంకు రుణాలు ఇవ్వాలని, కౌలు రైతులతో పాటు మొత్తం రైతంగానికి ఖరీఫ్ సీజన్ లో ఎరువులు, విత్తనాలు, పురుగుమందులతో పాటు బ్యాంకు రుణాలు, వ్యవసాయ పరికరాలు ఇవ్వాలని కోరుతున్నాము. ఎస్సీ, ఎస్టీ రైతులకు ఉచితంగా ఇవ్వాలని, ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకాన్ని తెలంగాణలో అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఏఐకెమ్ఎస్ జిల్లా సహాయ కార్యదర్శి పిన్నపు రెడ్డి రాఘవరెడ్డి ,ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, జిల్లా నాయకుడు పంజాల మురళి, అన్ రెడ్డి బాల్ రెడ్డి , వంగల మధుసూదన్ రెడ్డి, బద్దం వెంకటేష్ ,సుంచు రాములు, గండికోట దుర్గయ్య,వెంకటేష్, నర్సింహులు ,బాలయ్యలు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనం- రైతన్నకు నేస్తం ద్వారా ప్రతి గ్రామానికి వ్యవసాయ విశ్వవిద్యాలయం యొక్క నాణ్యమైన విత్తనాలను పంపిణీ

**తొలి అక్షరం/దంతాలపల్లి జూన్ 03:** దంతాలపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర వ్యవసాయ శాఖ మరియు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి ఆధ్వర్యంలో నాణ్యమైన విత్తనం- రైతన్నకు నేస్తం ద్వారా ప్రతి గ్రామానికి వ్యవసాయ విశ్వవిద్యాలయం యొక్క నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేయడం జరిగింది. ప్రతి రెవిన్యూ గ్రామానికి ఇద్దరు రైతులకు గాను వరి ధాన్యం విత్తనాలు మరియు ఒకరికి గాను పెసర పంట విత్తనాలను పంపిణీ చేయడం జరిగింది.మండల వ్యవసాయ అధికారి వాహిని మాట్లాడుతూ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని రైతులకు వివరించడం జరిగింది. **ఈ కార్యక్రమ ముఖ్యాంశాలు** గ్రామ గ్రామాన నాణ్యమైన విత్తనం- లాభసాటి వ్యవసాయానికి సోపానంప్రతి పంటలో నాణ్యమైన విత్తనం వాడినప్పుడు దిగుబడులు కనీసం 10-15 శాతం వరకు పెంచుకోవచ్చు.రైతు సోదరులు ఒకసారి నాణ్యమైన విత్తనాన్ని వ్యవసాయ పరిశోధన స్థానం ద్వారా సేకరించుకొని, సాగు చేసేటప్పుడు కొన్ని మెళకువలు పాటిస్తే, (ముఖ్యంగా వరి, పెసర, మినుము మరియు వేరుశనగ వంటి స్వపరాగ సంపర్కం జరిగే పంటల్లో) అదే విత్తనాన్ని కనీసం 2 నుండి 3 సంవత్సరాల వరకు వాడుకోవచ్చు.పంటల సాగులో నాణ్యమైన విత్తనం యొక్క పాత్రను





గుర్తించి, జయశంకర్ వ్యవసాయ వర్సిటీ ఈ సంవత్సరం 'నాణ్యమైన విత్తనం-రైతన్నకు నేస్తం' అనే ఒక వినూత్న కార్యక్రమాన్ని చేపట్టింది.ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో వ్యవసాయ పరిశోధన స్థానాల ద్వారా ఉత్పత్తి చేయబడిన నాణ్యమైన విత్తనాన్ని ఎంపిక చేయబడిన ముగ్గురు అభ్యుదయ రైతులకు అందజేయబడుతుంది.ఈ పథకాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు మరియు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచన మేరకు జూన్ 2వ తేదీన ఈ వినూత్న కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించబడుతుంది.ఈ నాణ్యమైన విత్తనాన్ని రైతులు సాగు చేసి తదుపరి పంట ద్వారా ఉత్పత్తియైన విత్తనాన్ని తోటి రైతు సోదరులకి తక్కువ ధరకే అందజేయాలి.ఎంపిక చేయబడిన రైతులకు విత్తనోత్పత్తిపై ఎప్పటికప్పుడు వ్యవసాయ శాస్త్రవేత్తల ద్వారా సలహాలు మరియు సూచనలు ఇవ్వబడుతాయి.ఈ పథకం ద్వారా రానున్న రెండు మూడు సంవత్సరాలలో ప్రతి గ్రామాన విత్తన స్వయం సమృద్ధి సాధించడమే కాకుండా తెలంగాణ రాష్ట్రం విత్తన భద్రతలో దేశంలోని మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవాలన్నదే ముఖ్య ఆశయం. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వ్యవసాయ మార్కెట్ కమిటీ తొర్రూర్ వైస్ చైర్మన్ బట్టు నాయక్ హాజరై ప్రభుత్వం చేపట్టిన నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం కార్యక్రమాన్ని రైతులు వినియోగించుకొని తద్వారా ఆ విత్తనాలను భవిష్యత్ తరాలకు అందించే విధంగా రైతులు సన్నద్ధం కావాలని సూచించడం జరిగింది. దంతాలపల్లి మండలంలోని అన్ని గ్రామాల నుంచి వచ్చిన రైతులు ఆత్మ కమిటీ మెంబర్ శ్రీ బొడ్డుపల్లి వెంకన్న, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొనడం జరిగింది.

# శ్రీరామగిరి కళాకారుల యాదిలో.. జీవి (బలగం)బాబు..!!

**• నేడు జీవి (బలగం) బాబు దశధినకర్మ.. • కళారంగానికి ఆయన మరణం తీరని లోటు.. • ప్రముఖ జానపద కళాకారుడు, అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత డాక్టర్ ఆదూరి కళాధర్ రాజు..**

**తొలి అక్షరం/నెల్లికుదురు/జూన్ 3:** ప్రముఖ నటుడు జీవి బాబు(బలగం)మరణం కళారంగానికి తీరని లోటుగా కళారంగంలో బాబు సేవలను స్మరించుకుంటూ,నేడు దశదినకర్మ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం శ్రీరామగిరి గ్రామానికి చెందిన అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత డాక్టర్ ఆదూరి కళాధర్ రాజు కళారంగంలోజీవి బాబుతో ఉన్న అనుబంధాని గుర్తుచేసు కుంటూ,తొలి అక్షరం ప్రతినిధితో ఆయన మాటల్లో కళాకారులకు పుట్టిన ఇల్లు, కళాకారులకు కొదువలేదు, జడా కోలాటం,చిరుతల భజన, స్త్రీ పురుషులు సమానంగా రాష్ట్ర,జాతీయ స్థాయిలో ప్రదర్శనలు ఇచ్చిన ఘనత వారిది కళారంగంలో ఉన్నవారిని ప్రతి శ్రీరామనవ మి ఉత్సవాలకు నాటక,కళా రంగంలో ఉన్నవారి సన్మానించు కోవడం గ్రామ కళాకారుల ప్రత్యేకత అలాగే గత సంవత్సరం వివేకనంద సంస్కృతిక సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సీత రామ కల్యాణం 40 వసంత సందర్భంగా జీవి (బలగం) బాబును ప్రత్యేక ఆహ్వానితులుగా ఆహ్వానించి సంస్థ నిర్మాణ బాధ్యులు ఘనంగా సన్మానించడం జరిగింది.జీవి బాబు (బలగం)ఇటీవల బాబు




మరణవార్త తెలుసుకొని కళారంగం పట్ల వారికి ఉన్న అనుబంధాని ఇక్కడి కళాకారులు నెమరు వేసుకొని ఉద్వేగానికి లోనయ్యారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడవడం జరిగింది. జీవి బాబు రంగస్థల నాటకాలలో తన నటన ప్రతిభతో పేరు తెచ్చుకున్న నటుడు "బలగం" చిత్రంలో ఆయన నటనకు ప్రేక్షకుల నుంచి మంచి గుర్తింపు లభించిందని,కళారంగంలో తన కున్న అనుబంధాన్నీ గుర్తుచేస్తూ తీవ్ర విచారం వ్యక్తం చేశారు.దాదాపు 40,45 సంవత్సరాల క్రితం కేసముద్రంలో ఉంటూ మా శ్రీరామగిరిలో "ఊరు ఉమ్మడి బతు కులు"అనే నాటకంతో పరిచయమై ఆ తర్వాత భారతీయ నాటక కళాసమితితో మా స్నేహం మరింత బలపడి ఆ తర్వాత ఆయన మంచితనంతో పలు మార్లు కలుసుకోవడంజరిగిందని, జ్ఞాపకాలను ఈ సందర్భంగాగుర్తు చేసు కున్నారు. సినిమా రంగంలో పనిచేసినా ఆయనకు నాటక రంగం అంటే ఎంతో మక్కువ ఉండేది. అనేక నాటకాలు వేస్తూ దాదాపు 15,20 సినిమాల్లో కూడా ఆయన నటించడం జరిగిందని ఎప్పుడు మాట్లాడిన సౌమ్యంగా ప్రేమగా అనురాగంతో మాట్లాడేవాడు.మా శ్రీరామగిరి వివేకానంద సాంస్కృతిక సమితి నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా గత40వ శ్రీసీతా రామ కళ్యాణం రోజు ఇక్కడి కార్యక్రమాల్లో భాగం పంచుకొని గ్రామస్తు లందరితో కలియ తిరిగి గ్రామ కళాకారులతో మాట్లాడిన సందర్భం నేటికి మా కళ్ళల్లో మెదులుతుంద న్నారు. బలగం సినిమాతో ఎంతో బలగాన్ని సంపా దించుకున్న బలగం బాబు ఈ బలగాన్ని అందర్నీ వదిలి ఇంతలోనే ఈ బలగానికి, కళారంగానికి దూరమ వుతాడని ఊహిం చలే కపోయామని. ఆయ న ఆత్మకు శాంతిని చేకూ రాలని వివేకానంద సంస్కృ తిక సమితి అధ్య క్షులు, కవి బొమ్మిడి వినోద్ రెడ్డి, సంస్థస భ్యులు పోరండ్ల సోమ య్య, రామగిరి ఉప్పలయ్య, మద్దెల నర్స య్య, సారయ్య,లు సంతాపం వ్యక్తం చేశారు.




# ప్రజా సమస్యలపై అధికారులు స్పందించాలి..

**- జిల్లా మెజిస్ట్రేట్, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్..**

**తొలి అక్షరం/నెల్లికుదురు/జూన్ 3:** రెవెన్యూ సదస్సులో ప్రజా సమస్యలపై ప్రతి ఒక్క అధికారి స్పందించాలని అందించాలన్నారు.మంగళవారం మండలంలోని వావిలాల గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సును జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దరఖాస్తులు, రిజిస్టర్ లో ప్రజా సమస్యలను, ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు.దరఖాస్తులు,రిజిస్టర్స్ ను తనిఖీ చేసిన కలెక్టర్ ప్రజల సమస్యలపై తక్షణ సూచనలు చేశారు. రెవెన్యూ శాఖ నిర్వహిస్తున్న దరఖాస్తులను, రిజిస్టర్ ల ను స్వయంగా తనిఖీ చేశారు. రికార్డుల నిర్వహణ పద్ధతిపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,భూ సంబంధిత సమస్యల పరిష్కారంపై తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుంద న్నారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు రెవిన్యూ డివిజనల్ అధికారి గణేష్,తహసీల్దార్ చందా నరేష్,అధికారులు,తదితరలు గ్రామపాల్గొన్నారు.





# దుర్గమాత ఉత్సవాలకు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ఆహ్వాన పత్రికను అందచేసిన ఆలయ కమిటీ

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 03:** యాదాద్రి ఆలేరు మండలం దుర్గామాత ఉత్సవాలకు స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి ఆహ్వాన పత్రికను అందజేసిన ఆలయ కమిటీ అధ్యక్షులు కొలుపుల హరినాథ్, నీలం వెంకటస్వామి, తునికి దశరథ,తదితరులు ఉన్నారు.

# తెగిన చెరువులు, రోడ్లు మరమ్మతులు చేయడంలో ప్రభుత్వం విఫలం..

**- మాజీ ఎంపీ, బిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాలోతు కవిత..**



**తొలి అక్షరం/నెల్లికుదురు/జూన్ 3:** జిల్లా పరిధిలో తెగిన చెరువులు, రోడ్లు మరమ్మతులు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎంపీ టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత ధ్వజమెత్తారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం రాజులకొత్తపల్లి, శ్రీరామగిరి గ్రామంలో తెగిన రోడ్లు చెరువు కట్టల పరిశీలించారు,ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత సంవత్సరం కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో వరదల వల్ల తీవ్రంగా దెబ్బతినిరోడ్లు, పలు చోట్ల తెగిన చెరువు కట్టలను మరమ్మతు చేయడంలో ప్రజా ప్రభుత్వమని చెప్పుకునే మంత్రులు కనీసం వాటి వంక చూడరు చూడకపోవడం శోచనీయమన్నారు.మళ్ళీ వర్షాలు వచ్చే సమయం వచ్చిందని వెంటనే మరామత్తులు చేపట్టాలని ప్రభుత్వానిని డిమాండ్ చేశారు. గత వర్షాలకు దెబ్బతిన్న చెరువు కట్టల మరమ్మతులు సంవత్సరం గడుస్తున్న మరమ్మతులు చేపట్టకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిలువెత్తువల్ల నిదర్శనం అన్నారు. వేలాది ఎకరాలు నీటి పాలు కావడమే కాకుండా మట్టి కుర్కుపోయి వ్యవసాయానికి సేద్యం కానీ పరిస్థితి నెలకొన్నదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మళ్లీ వర్షం వర్షాకాలం సమీపి స్తున్న కారణంగా రైతులకు నష్టం వాటిల్లకుండా మరమ్మతులు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .వివిధ గ్రామాల రైతులు టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చదరంగం క్రీడా పోటీలకు ఏసీపీ లక్ష్మీనారాయణకు ఆహ్వానం

**- ప్రత్యేకంగా ఆహ్వానించిన చెస్ అకాడమీ నిర్వాహకుడు జగన్**




**తొలి అక్షరం/షాద్ నగర్,జూన్ 03:** చదరంగం క్రీడలను ప్రోత్సహించేందుకు పోలీసు అధికారులు ముందుకొస్తున్నారు. జూన్ 4వ తేదీన షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డులోని శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాల ప్రక్కనగల పతంజలి యోగా సెంటర్‌లో జరిగే చదరంగం క్రీడా పోటీలకు షాద్‌నగర్ ఏసీపీ లక్ష్మీనారాయణను ప్రత్యేక అతిథిగా ఆహ్వానించారు.ఈ పోటీలను షాద్‌నగర్ చెస్ అకాడమీ కోచ్, ఆర్బిటర్ వానరాసి జగన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. పోటీల ప్రారంభ కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలనకు ఏసీపీ లక్ష్మీనారాయణను ప్రత్యేకంగా ఆహ్వానించినట్లు నిర్వాహకుడు తెలిపారు. ఈ ఆహ్వానానికి ఏసీపీ సానుకూలంగా స్పందించి, కార్యక్రమానికి హాజరుకానున్నట్లు చెప్పారు.ఈ సందర్భంగా ఏసీపీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ...క్రీడలు మానసిక శక్తిని పెంపొందిస్తాయి. చదరంగం వంటి మేధస్సు ఆధారిత క్రీడలకు పాఠశాల స్థాయిలో ఆదరణ ఉండటం హర్షణీయమని అభిప్రాయపడ్డారు.పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వానరాసి జగన్ తెలిపారు. విద్యార్థులు, యువత పాల్గొనాలంటూ కోరారు.

# నర్సింహులపేట ఊరు పేరు మీద ఆసరా పింఛన్ మంజూరు

● గ్రామంలో, సుమారు 55 మంది నర్సింహులపేట నివాసులు కానటువంటి వారికి పెన్షన్ మంజూరి అయింది, ప్రతినెల వీరి డబ్బులు ఎవరు డ్రా చేస్తున్నట్లు ● గత ఆరు మాసాల క్రితం మరణించిన వారి పేరు పై కూడా డబ్బులు డ్రా చేసేస్తున్న వైనం ● ఊరు పేరుకు మంజూరైన ఆసరా పెన్షన్ కు ఎస్. కే.ఎస్,ఐ. డి,నెంబర్ 22 10 10 12 442 కేటాయింపు ● మరణాల నమోదు, పెన్షన్ చెల్లింపులు చేసే విభాగల మధ్య సమన్వయ లోపంతో గ్రామపంచాయతీ కార్యదర్శులకు వరాలు కురిపిస్తున్న తీరు




**తొలి అక్షరం/నర్సింహులపేట జూన్ 3:** ప్రభుత్వం రాష్ట్రంలోని వృద్ధులకు, ఒంటరి మహిళలకు, వితంతువులకు, గీతా కార్మికులకు, చేనేత కార్మికులకు, వికలాంగులకు, బీడి కార్మికులకు, ఎంతో కొంత ఆర్థిక భరోసా కల్పించాలనే కృత నిశ్చయంతో 2018- 2021 నుండి,ప్రతినెల 2016/- రూపాయలు అర్హులైన లబ్ధిదారుల ఖాతాలలో జమ చేస్తుంది. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించి, రైతుబంధు డేటాకు అనుసంధానం చేయకపోవడంతో, భూమి పరిమితికి మించిఉన్న టువంటి వ్యక్తులు సైతం ఆసరా పెన్షన్ తీసుకోవడం, ప్రభుత్వ ఉద్యోగస్తులుగా కుటుంబ సభ్యులు కలిగినటువంటి వ్యక్తులకు సైతం పెన్షన్ రావడం జరుగుతుంది. మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలో మాత్రం నర్సింహులపేట గ్రామానికే ఆసరా పెన్షన్ మంజూరు కావడం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివిధ సాంకేతిక కారణాలతో నర్సింహులపేట నివాసులు కానటువంటి 55 మంది వ్యక్తులకు ఆసరా పెన్షన్ మంజూరి అయింది, గ్రామంలోని పెన్షన్ లబ్ధిదారు లు స్థానిక తపాలా కార్యాలయంలో వారి యొక్క పెన్షన్ డబ్బులు డ్రా చేసుకుంటున్నారు, కొంతమంది లబ్ధిదారుల బయోమెట్రిక్, నమోదు కాకపోవడం మూలాన సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శికి, లేదా కారోబారుకు బయోమెట్రిక్ ద్వారా డబ్బులు డ్రా చేసి లబ్ధిదారులకు చెల్లింపు చేసే విధంగా ప్రభుత్వం వెసలు బాటు కల్పించింది, కథ ఇక్కడే అడ్డం తిరిగి వారికి కాసులు కురిపిస్తుంది. **కండ్లు బైర్లు కమ్మి, విస్తు పోయే విషయాలు** గత ప్రభుత్వం రెండో విడత ఆసరా పెన్షన్ల విషయంలో ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాల మేరకు 57 సంవత్సరాల వయసుగల వారికి పెన్షన్ మంజూరు చేసింది, సమగ్ర కుటుంబ సర్వే రిపోర్టుతో సంబంధం లేకుండా, ఆఫ్ లైన్ లో ఆయా గ్రామ పంచాయతీలలో దరఖాస్తు ఫారాలు తీసుకోవడం జరిగింది, ఇక్కడే గ్రామపంచాయతీ కార్యదర్శి, కారోబారులు తమ చేతివాటం ప్రదర్శించి, అంగన్వాడి, ప్రభుత్వ ఉద్యోగస్తులు, కుటుంబ సభ్యులలో ఉన్నట్లయితే కుటుంబములోని పెద్దవారైనా యజమాని, యజమానురాళ్లకు పెన్షన్ రాదు అని నిబంధన ఉన్న, నిబంధనలను పక్కకు పెట్టి, భూమి పరిమితికి మించిన వ్యక్తుల పేర్లు, అంగన్వాడీ టీచర్ల కు, మరియు వారి కుటుంబ పెద్దలకు, ప్రభుత్వ ఉద్యోగులుగా కుటుంబ సభ్యులు ఉన్న వారి తల్లిదండ్రులకు, గ్రామపంచాయతీ కార్యదర్శి, కారోబారు పెన్షన్ మంజూరి కొరకు సిఫారసు చేయడం మూలాన అనర్హులైనటువంటి వారికి కూడా పెన్షన్ మంజూరు అయింది. ఆరు మాసాల క్రితం చనిపోయినటువంటి వ్యక్తుల పేర్లు, తొలగించకుండా చనిపోయిన వారే డబ్బులు డ్రా చేసినట్లు, యుటిలైజేషన్ సర్టిఫికెట్ సమర్పించడం, మరల వచ్చే నెలకు ప్రతిపాదనలు పంపడం జరుగుతుంది. మరి మరణించిన వారి పేరు మీద, నర్సింహులపేట నివాసులు కానటువంటి 55 మంది లబ్ధిదారుల డబ్బులు, ఒక్కొక్కరికి నెలకు 2016/- రూపాయల చొప్పున గత ఆరున్నర సంవత్సరాల నుండి ఎవరు డ్రాచేస్తున్నట్లు, ఒక్క నర్సింహులపేట ప్రాంతం కాని వారి పెన్షన్ లిస్టు చూస్తేనే 55మంది పేర్లు లభ్యమైనవి. ఇంకా లోతుగా విశ్లేషణ చేస్తే 50 కి పైన బినామీ పేర్లు లభ్యమయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది, దీనిపై జిల్లా ఉన్నత స్థాయి అధికారులు సమగ్ర విచారణ జరిపి, ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న బాధ్యులను గుర్తించి ప్రభుత్వ సొమ్మును రికవరీ చేసి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా నర్సింహులపేట ప్రజలు కోరుతున్నారు.







## రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకున్న ఈరగాని రమ్య చంద్రిక గౌడ్

**తొలి అక్షరం/నర్సింహులపేట జూన్. 03:** మహబూబాబాద్ జిల్లాలో సాక్షి తెలుగు దిన పత్రికలో జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గా పనిచేస్తున్న నర్సింహులపేట మండల కేంద్రానికి చెందిన ఈరగాని బిక్షం చిన్న కుమార్తె ఈరగాని రమ్య చంద్రిక గౌడ్ జవహర్లాల్ నెహ్రూ టెక్నాలజీ యూనివర్సిటీ హైదరాబాద్ (JNTU)లో Msc ఆర్గానిక్ కెమిస్ట్రీ విభాగంలో ప్రతిభ కనబరిచి ఉత్తమ ర్యాంకు సాధించి మంగళవారం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకోవడం జరిగింది. ప్రస్తుతం రమ్య చంద్రిక గౌడ్ మహబూబాబాద్ జిల్లా మున్సిపాలిటీలో వార్డ్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్నారు. గవర్నర్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకున్న వీరగాని రమ్య చంద్రిక గౌడ్ కు గ్రామస్తులు బంధువులు స్నేహితులు అభినందనలు తెలియజేశారు.

## ప్రభుత్వ ఐటిఐలో దరఖాస్తులకు ఆహ్వానం


// పత్రికా ప్రచురణార్థం //
తెలంగాణ ప్రభుత్వము
ఉపాధి మరియు శిక్షణ శాఖ
ప్రిన్సిపాల్
ప్రభుత్వ ఐ.టి.ఐ., కాజీపేట.

పత్రిక ప్రకటన

TG ITI Admissions : హనుమకొండ జిల్లా బాపూజీ నగర్ ఖాజీపేట లో ఉన్న ప్రభుత్వ ఐ.టి.ఐ ఖాజీపేట విద్యా సంస్థ లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను మొదటి విడత ప్రవేశానికై దరఖాస్తులు ఆన్‌లైన్ పద్ధతిలో వివిధ ట్రేడ్ లలో (ఎలక్ట్రీషియన్, ఎలక్ట్రానిక్ మెకానిక్, డ్రాఫ్ట్ మ్యాన్ సివిల్, ఫిట్టర్, డ్రస్ మేకింగ్, స్టెనోగ్రాఫర్ ట్రేడ్ లలో) కోరనైనది. దీనికి గాను తగిన సర్టిఫికెట్లను అప్లోడ్ చేయగలరు. 10వ తరగతి మార్కులు మరియు "రూల్ ఆఫ్ రిజర్వేషన్" ప్రాతిపదికన ఎంపిక జరుగుతుంది. ఆసక్తి గల అభ్యర్థులు ఈ క్రింది వెబ్ సైట్ లో ఆఖరి తేది లోగా దరఖాస్తు చేయగలరు.
https://iti.telangana.gov.in

| ఆన్ లైన్ దరఖాస్తు ఆరంభపు తేది | ఆన్ లైన్ దరఖాస్తు ముగింపు తేది |
|---|---|
| 02/06/2025 | 21/06/2025 |

ఎన్ని కాలేజీలకైనా ఎన్ని ట్రేడుల కైనా ఒకటే ఆన్ లైన్ దరఖాస్తు సరిపోతుంది.
అర్హులైన అభ్యర్థులు ఇట్టి సదవకాశమును వినియోగించుకోగలరు.
తేది: 03-06-2025

ఇట్లు
మీ భవదీయుడు
(పి. వెంకటేశ్వర్ రావు)
ప్రిన్సిపాల్
ప్రభుత్వ ఐ.టి.ఐ కాజీపేట.

దీని ప్రతి ప్రచురణ నిమిత్తం జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి A.D. గారి కి తగు ప్రచారం నిమిత్తం పంపడమైనది.
దీని ప్రతి ప్రచురణ నిమిత్తం అన్ని దిన పత్రికలకు తగు ప్రచారం నిమిత్తం పంపడమైనది.

**తొలి అక్షరం/కాజీపేట జూన్ 4:** హనుమకొండ జిల్లా కాజీపేట ప్రభుత్వ ఐటిఐ లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను మొదటి విడత ప్రవేశానికై దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటిఐ ప్రిన్సిపల్ పి. వెంకటేశ్వర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్లైన్ పద్ధతిలో వివిధ ట్రేడ్ లలో( ఎలక్ట్రీషియన్, ఎలక్ట్రానిక్ మెకానిక్, డ్రాఫ్ట్ మాన్ సివిల్, ఫిట్టర్, డ్రెస్ మేకింగ్, స్టెనోగ్రాఫర్ ట్రేడ్లలో ) దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. పదవ తరగతి మార్కులు మరియు రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రాతిపదికన ఎంపిక జరుగుతుందని ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 21వ తేదీ లోపు https: iti.telangana.gov.in వెబ్సైట్లో దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

# కల్లుగీత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వంఇచ్చిన హామీలు అమలు చేయాలి:మేకపోతుల వెంకటరమణ

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 03:** కల్లుగీత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రమాద నివారణకు సేఫ్టీ మోకులు తక్షణమే ఇవ్వాలని 560 జీవో ప్రకారం ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల భూమి ఇవ్వాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ డిమాండ్ చేశారు.రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం డిమాండ్ చేస్తుంది.మంగళవారం రోజు హైదరాబాద్ సంఘం రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ సమావేశం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు అధ్యక్షతన జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మేకపోతుల వెంకటరమణ,బెల్లంకొండ వెంకటేశ్వర్లు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని అన్నారు.ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి రాష్ట్ర ప్రతినిధి బృందం ఇప్పటికే రెండుసార్లు కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కానీ ఎలాంటి పురోగతి లేదన్నారు. వృత్తిలో ప్రమాదం వలన వందలాదిమంది గీత కార్మికులు చెట్టుపై నుండి పడి చనిపోవడం, వికలాంగులు కావడం జరుగుతుంది. ప్రమాదానికి గురి అయ్యి వందలాది మంది చనిపోయారంటే ఎంత ప్రమాదమో అర్థం చేసుకోవచ్చు. రాష్ట్ర ప్రభుత్వం వీటి నివారణకు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు. టాడి కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం ఐఏఎస్ చొరవతో సేఫ్టీ రోప్ 2022 లో యాదగిరిగుట్టలో రూపొందినప్పటికీ గత ప్రభుత్వం ఇవ్వలేదు. ఈ ప్రభుత్వం కూడా జాప్యం చేస్తుంది. తక్షణమే ఇచ్చి గీత కార్మికులకు ప్రాణ రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు పది లక్షలు రూపాయలు ఎక్స్ గ్రేషియా నెలరోజుల లోపు ఇస్తామన్నారు. అధికారంలోకి వచ్చి సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు ఎవరికీ ఇవ్వలేదు. ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయలేదు. మెడికల్ బోర్డు విధానం తొలగించలేదు. ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తక్షణమే వీటిపై స్పందించాలి. టాడి కార్పొరేషన్ నుండి ఇచ్చే తక్షణ సహాయం తీవ్ర జాప్యం జరిగింది వాటిని వెంటనే అందివ్వాలి. ప్రతి జిల్లాలో నీరా, తాటి ,ఈత ,ఉత్పత్తుల పరిశ్రమలను ఏర్పాటు చేసి యువతి యువకులకు ఉపాధి కల్పించాలనీ అన్నారు.చెట్ల పెంపకానికి ప్రతి సొసైటీకి జీవో నెంబర్ 560 ప్రకారం 5 ఎకరాల చొప్పున భూమి ఇవ్వాలి. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సర్వాయి పాపన్న విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఆగస్టు 18 లోపు నిర్మించాలి. జనగామ జిల్లాకు పాపన్న పేరు పెట్టాలి.50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి 4,000 రూపాయల పెన్షన్ ఇవ్వాలి.ఏజెన్సీ ప్రాంతాలలో కల్లు సొసైటీలను పునరుద్ధరించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీల అమలుకై జూన్, జూలై నెలలలో రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది కల్లుగీత కార్మికులతో ఆందోళన పోరాటాలు చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. వెంకట నర్సయ్య ,గౌని వెంకన్న ,బాల్నే వెంకట మల్లయ్య ,పామనుగుళ్ల అచ్చాలు,రాష్ట్ర కార్యదర్శులు చౌగానీ సీతారాములు, బూడిద గోపి, ఎస్ రమేష్ గౌడ్, మడ్డి అంజిబాబు,తదితరులు పాల్గొన్నారు.




# డా బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమం

● ముఖ్యఅతిథిగా పాల్గొన్న ముఖ్యమంత్రి సలహాదారులు... వేం నరేందర్ రెడ్డి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాసి పేద ప్రజల బతుకుల్లో వెలుగులు నింపారు..






**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 3:** మంగళవారం ఇనుగుర్తి మండల కేంద్రంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కాంస్య విగ్రహ ఆవిష్కరణలో ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారులు వేం నరేదర్ రెడ్డి , రిటైర్డ్ అడిషనల్ డీజీపీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్ , మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ ,ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్రావు,మాజీ ఎంపీ మాలత్ కవిత, మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ పాల్గొన్నారు.తొలుత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించినఅనంతరం వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ,భారత దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన రాజ్యాంగాన్ని రూపొందించే స్థాయికి ఎదిగిన బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాసి పేద ప్రజల బతుకుల్లో వెలుగులు నింపారని అన్నారు.అటువంటి మహానేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు సహకరించిన దాతలకు,కష్టపడ్డ ప్రతి వ్యక్తికి పేరుపేరునా అభినందిస్తున్నట్లు తెలిపారు.రాజ్యాంగ స్ఫూర్తిని అంబేద్కర్ ఆశయాలను దెబ్బతీసేలా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని వారి కుట్రను తిప్పికొట్టేందుకే జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నదని అన్నారు. అణగారిన వర్గాలకి డా బి ఆర్ అంబేద్కర్ ఆశా కిరణం అని బడుగు బలహీనుల జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడు అని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, గండు సావిత్రమ్మ, వద్దిరాజు కిషన్, అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లింగాల రవికుమార్, జిల్లా అధ్యక్షులు కామ సంజీవరావు, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, అంబేద్కర్ సంఘం నాయకులు మందుల సామెల్,,జిల్లా నాయకులు, మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు,దళిత సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెవెన్యూ గ్రామసభలను భూ సమస్యలు ఉన్న రైతులు,ప్రజలు వినియోగించుకోవాలి

**● జిల్లాలో (2) రెవెన్యూ డివిజన్లు, (18) మండలాలు, (288) రెవెన్యూ గ్రామాలు ● జిల్లాలో నేటి నుండి ప్రారంభమైన రెవెన్యూ సదస్సులు ● భూ సమస్యల పరిష్కారానికి గొప్ప వేదిక భూభారతి నూతన రెవెన్యూ చట్టం ● జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**





**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 3:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన భూభారతి రెవెన్యూ చట్టం - 2025, రెవెన్యూ గ్రామసభలు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈరోజు నుండి జూన్ 20 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని రెవెన్యూ గ్రామాలలో సదస్సులు నిర్వహించి భూ సమస్యలు ఉన్న రైతుల వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించడం కోసం ఈ సదస్సులను ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఏర్పాటు చేయనైనదనీ, జిల్లా కలెక్టర్ అన్నారు,రాష్ట్రవ్యాప్తంగా పైలెట్ ప్రాజెక్టులో భాగంగా దంతాలపల్లి మండలంలో ఇప్పటికే రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని అన్నారు,రెండు బృందాలుగా రెవెన్యూ సిబ్బందిని నియమించిఉదయం 9 నుండి 4 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు,ఇప్పటికే స్థానిక తహసీల్దారులు పూర్తిస్థాయిలో సంబంధిత రెవెన్యూ గ్రామాలలో ప్రచారం నిర్వహించి ప్రజలను చైతన్య పరచామని, సమాచారం అందించడం జరిగిందన్నారు,మంగళవారం ఆయన మహబూబాబాద్ మండలం సింగారం, నెల్లికుదురు మండలం, వావిలాల రెవెన్యూ గ్రామాలలో జరుగుతున్న సదస్సులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు, ప్రభుత్వం సూచించిన ప్రకారం రెవెన్యూ గ్రామసభలను పక్కాగా నిర్వహించాలని దరఖాస్తుదారులకు ముందస్తు ఫారాలను ఇవ్వాలని వారి యొక్క దరఖాస్తులను పరిశీలించి స్వీకరించాలన్నారు, సదస్సులలో ప్రత్యేక హెల్ప్ డిస్కులను ఏర్పాటు చేయాలన్నారు, వాటి ద్వారా దరఖాస్తుదారులకు తగు సూచనలు చేస్తూ దరఖాస్తులను పూరించుటకు సహకరించాలన్నారు,జిల్లా వ్యాప్తంగా ప్రతీ రోజు వచ్చిన దరఖాస్తుల స్థితిగతులను పరిశీలించి ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు, అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) కె. వీరబ్రహ్మచారి,కురవి మండలం తిరుమలపురం, మొగిలిచర్ల, రెవెన్యూ గ్రామాలలో జరుగుతున్న సదస్సులను పరిశీలించారు,ప్రజలకు అనువైన ప్రదేశాలు గ్రామపంచాయతీ, రైతు వేదికలు, తదితర ప్రదేశాలలో ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలతో రెవెన్యూ సదస్సుల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు పక్కా ప్రణాళికతో సదస్సులు నిర్వహిస్తూ పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు,

## గురిమెళ్ళ,వెంకటాపురంలో భూ భారతి సదస్సులు

**- తహశీల్దార్ నాగరాజు**

**తొలి అక్షరం/బయ్యారం, జూన్ 3:** మండలంలోని గురిమెళ్ళ, వెంకటాపురం రెవిన్యూ గ్రామాలలో భూ భారతి చట్టం పై రెవెన్యూ సదస్సు మంగళవారం మండల తహసిల్దార్ నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని రైతులు తమ భూ సమస్యలపై ఫిర్యాదులను అందజేసినట్లు తెలిపారు. గురిమల్ల రెవెన్యూ గ్రామం నుండి 42 రైతులు సాదా బైనమా, వారసత్వము, గతంలో పట్టా చేయాలని పెట్టుకున్న దరఖాస్తులను పరిశీలించి భూమి హక్కు పత్రం కల్పించాలని దరఖాస్తులను అందించారని తెలిపారు. వెంకటాపురం రెవెన్యూ గ్రామం నుండి 9 దరఖాస్తులు అందిన ట్లు తెలిపారు.ఈ రెవెన్యూ సదస్సులో ఆర్.ఐ సందీప్,సిబ్బంది వెంకన్న, రైతులు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం

**● జిల్లాలో విత్తనాలు,ఎరువులు, యూరియా, డిఏపి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి**
**● పట్టణం అభివృద్ధికి ప్రత్యేక కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేయండి**
**● మెడికల్,ఇంజనీరింగ్, డిగ్రీ, జూనియర్ కాలేజీ, హార్టికల్చర్ యూనివర్సిటిల నిర్మాణం, కార్యకలాపాల నిర్వహణకు వేగంగా చర్యలు తీసుకోవాలి**
**● భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు వినియోగించుకోవాలి**
**● అధికారులు అభివృద్ధిలో భాగస్వాములై అంకితభావంతో ప్రజలకు సేవ చేయాలి**
**● పదవ తరగతి ఫలితాలపై జిల్లా యంత్రాంగంకు అభినందనలు**
**● ముఖ్య మంత్రి సలహాదారు... వేం నరేందర్ రెడ్డి**





**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 3:** మంగళవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామ్ చందర్ నాయక్, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళీ నాయక్, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, డిఎఫ్ఓ విశాల్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె. వీరబ్రహ్మచారిలి, లతో కలిసి రాష్ట్ర, ఉమ్మడి జిల్లా, మహబూబాబాద్ అధికారులతో జిల్లా అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై ముఖ్య మంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి,సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అంతంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదవాడికి సొంతింటి నిర్మాణం అని ఈ పథకంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు నిర్మించాలని దృఢ సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. జిల్లాలో జూన్ 10వ తారీఖు వరకు ప్రోసిడింగ్ కాపీలు మంజూరు. చేసి బేస్మెంట్ లేవలు పూర్తి చేసిన అన్నిటికి డబ్బులు వెంటనే ఇవ్వాలని సూచించారు. గత పది సంవత్సరాల నుండి పేదవాడికి సొంత ఇల్లు నిర్మాణ పథకం ప్రవేశపెట్టలేదని ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేసిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కావాల్సిన ఇసుక రీచ్ ద్వారా ప్రభుత్వ నిబంధన పనులు జారీ చేయాలన్నారు. ప్రస్తుత వానకాల పరిస్థితుల దృష్ట జిల్లాలో తగినన్ని ఎరువులు సిద్ధంగా ఉంచుకోవాలని, కల్తీ ఎరువులు అమ్మకాలు చేస్తే పీడియా యాక్టివ్ నమోదు చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులు వారి ధాన్యంతో పాటు అగ్రికల్చర్ ఇతర వాణిజ్య ఉద్యాన పంటల వేటకు రైతులు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో రికార్డ్ స్థాయిలో ధాన్యం ఉత్పత్తి అయినందుకు అనుగుణంగా జిల్లా ఎంత తొందరగా చర్యలు తీసుకుందని మిగిలిన ధాన్యం కొనుగోలు రెండు మూడు రోజుల్లో పూర్తి చేయాలని కోరారు. 10వ తరగతి పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం మహబూబాద్ జిల్లా విద్యాశాఖను యంత్రాంగాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. విద్యాశాఖ చూపిన ప్రతిభ ఆధారంగా అన్ని విభాగాల అధికారుల జిల్లాల అన్ని ఫార్మాట్లో ముందు వరుసలో నిలవాలని సూచించారు. మహబూబాద్ జిల్లాలో జేఎన్టీయూ, మెడికల్ కాలేజీ, డిగ్రీ కాలేజ్, అగ్రికల్చర్ యూనివర్సిటీలో కేటాయించారు. పూర్తి చేయాలని అందుకు తగిన ప్రణాళికలు వెంటనే సిద్ధం చేయాలని అధికారులను చూసించారు. కేవలం విద్య ద్వారా మాత్రమే ఉన్నత శిఖరాలను చేర్చుకోవచ్చని అందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. జిల్లా అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ట్యాంక్బండ్ రోడ్డు విస్తరణ పనులు శృతి వనం ఇన్నర్ రింగ్ రోడ్డు కూరగాయల మార్కెట్ గాంధీ పార్క్ వినియోగం తీసుకురావడానికి సిద్ధం చేయాలి అన్నారు నూతనంగా ఏర్పడిన కేసులు మున్సిపాలిటీ కార్యక్రమాలు నిర్వహించిన నూతన భవనం రెసిడెన్షియల్ పాల్టింగ్ కాలేజీ ఎస్సీ కమ్యూనిటీ హాల్ మినీ స్టేడియం స్వాగత తోరణాలు బతుకమ్మ ఘాట్ అండర్ డ్రైనేజీ డంపింగ్ నూతన భవన నిర్మాణం ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డ్ రోడ్ల విస్తరణ లైబ్రరీ ఫైర్ స్టేషన్ డిగ్రీ కాలేజ్ సబ్ స్టేషన్ కార్యకర్తలు నిర్వహణ కావాల్సిన పరిపాలన అనుమతులు కోసం జిల్లా యంత్రంగా వేగంగా చర్యలు తీసుకోవాలని సూచించారుమహబూబాబాద్, కేసముద్రం మార్కెట్ యార్డుల విస్తరణ పనుల కోసం స్థలాలను పరిశీలించాలని తెలిపారు. నారాయణపురం గ్రామ భూ సమస్యకు నూతన భూభారతి చట్టం ద్వారా సత్వర పరిష్కారం చూపి చర్యలు తీసుకోవాలని అన్నారు. గిరిజన జిల్లా ఆయన మహబూబాద్ జిల్లా బంజారా భవనిర్మానికి స్థలం సేకరణ ప్రతిపాదన సిద్ధాం చేసి పంపలన్నన్నారు.జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ భూములను గుర్తించి రక్షించాలని భవిష్యత్తులో ప్రజల సౌకర్యం వాటి వినియోగం చేయాలని కోరారు. గతంలో వచ్చిన భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న చెరువుల కాలువల మరమ్మతులు వెంటనే చేయాలని సూచించారు. ప్రాంతంలోని దేవాలయ పురాతన అభివృద్ధి కోసం శాశ్వతంగా ప్రత్యేక కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేయాలన్న జిల్లాలో చేపట్టబోయే విద్యాసంస్థలు తదితర ప్రభుత్వ కార్యాలయంలో అన్ని మౌలిక వసతులు టాయిలెట్స్ డైనింగ్ తరగతి గదులు అధిక ప్రాధాన్య ఇస్తూ ఉన్నత స్థాయిలో నిర్మించాలన్నారు. ప్రతి ఒక్కరు అనేక ఇబ్బందులు పడ్డారని ప్రస్తుత ప్రభుత్వ నూతన రెవెన్యూ చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారానికి మార్గం వేసిందన్నారు అందులో భాగంగా ఈరోజు నుండి రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ గ్రామ సభ నిర్వహించడం జరుగుతుందని అధికారుల జిల్లా అభివృద్ధిలో భాగస్వామ్యం ప్రజలకు సేవ చేయాలను సూచించారు. ఈ అభివృద్ధిలో టూరిజం ఇతర విభాగాన్ని నిధుల సేకరణ తదితరులు అంశాలపై ముఖ్యమంత్రి తో మాట్లాడి నిధులు సమీకరించడం కోసం కృషి చేస్తాను అన్నారు. ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్, మహబూబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్రావు, మహబూబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ జిల్లా అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు తీసుకొచ్చి వివరించారు. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ సలహాదారులు పార్లమెంట్ సభ్యులు శాసనమండలి సభ్యులు తెలిపిన సూచనల ప్రకారం ఎలాంటి డివిషన్ లేకుండా జిల్లా యంత్రాంగం పనిచేస్తుందన్నారు సమావేశా అనంతరం ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనులను పరిశీలించి ధరలో ప్రారంభోత్సవాన్ని సిద్ధంగా ఉండే విధంగా పనులు వేగవంతం చేయాలని సమయ అధికారులకు సూచించారు.

# ఈ నెల 4, 5 తేదీల్లో అండర్ - 19 జిల్లా జట్లు ఎంపిక

**● రెండవ వారంలో ఇంట్రా డిస్ట్రిక్ట్ క్రికెట్ పోటీలను మహబూబాబాద్ జిల్లా క్రీడాకారులు వినియోగించుకోవాలి ● మహబూబాబాద్ క్రికెట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బి. అజయ్ సారథి రెడ్డి వెల్లడి**



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 3:** గ్రామీణ జిల్లాల్లో క్రికెట్ ప్రోత్సహించే క్రమంలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ హెచ్ సి ఏ ఆధ్వర్యంలో వరంగల్ క్రికెట్ అసోసియేషన్ డబ్ల్యూ డి సి ఏ జిల్లా ప్రధాన కార్యదర్శి చాగంటి శ్రీనివాస్( మార్షల్ శ్రీను) ప్రకటన అనుసారం ఉమ్మడి వరంగల్ జిల్లాకి చెందిన హన్మకొండ, వరంగల్, జనగాం, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్ 6 జిల్లాల అండర్ 19 జిల్లా జట్లను ఎంపిక పోటీలు ఈ నెల 4 , 5వ తేదిల్లో కరుణాపురంలోనీ వంగపల్లి క్రికెట్ క్రీడమైదానంలో నిర్వహించనున్నట్లు మహబూబాబాద్ క్రికెట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బి అజయ్ సారది రెడ్డి ఒక ప్రకటన లో తెలిపారు, మహబూబాద్ క్రికెట్ జట్టు కూడా అక్కడే ఎంపిక ఉంటుందని ఎంపికైన 6 జిల్లా జట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా వేదికగా జూన్ నెల రెండవ వారం నుండి నిర్వహించనున్న వన్ డే లీగ్ టోర్నమెంట్ పాల్గొని అందులో రాణించిన క్రీడాకారులనీ ఉమ్మడి వరంగల్ అండర్ 19 జిల్లా క్రికెట్ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నారు,ఆసక్తి గల 1, సెప్టెంబర్ 2006 నుండి జన్మించిన ఔత్సయిక క్రీడాకారులు మీసేవ జారీ చేసిన పుట్టిన రోజు తేదీ, ఆధార్ కార్డు , స్వంత క్రికెట్ కిట్ తో పాల్గొన వలెను.మహబూబాబాద్ ప్రాంతక్రీడాకారులు ఉపయోగించు కోవాలని తెలిపారువివరాలకు సంప్రదించండిమెతుకు కుమార్చీఫ్ కోచ్సెల్ 9885267524తోట వినయ్ కుమార్.సహాయ కోచ్సెల్ 8143781395

# మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావ్ పుట్టినరోజు

**● మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో పేద విద్యార్థులకు నోట్ బుక్ ,పెన్నుల పంపిణీ**

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 3:** మహబూబాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఎండి ఫరీద్ ఆధ్వర్యంలో కంకర్బోర్డ్ కాలని పేద ముస్లిం విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది.అనంతరం పిల్లల మధ్యలో కేక్ కట్ చేసి హరీష్ రావు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.చినిగిన చొక్కా అయిన తొడుక్కో కానీ మంచి పుస్తకం కొనుక్కో అంటూ, జీవితంలో విద్యార్థులు తలెత్తుకొని బతికే విధంగా ఆకాంక్షతో పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది.విద్యార్థులందరూ బంగారు భవిష్యత్ కలిగి ఉండాలనే లక్ష్యంతో జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలనే తపనతో ఈరోజు పేద విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది అని ఫరీద్ తెలిపారు.పేదోడి ఆయుధం కేవలం చదువు మాత్రమే అని కొనియాడారు.ఒక సిరా చుక్క లక్ష మెదళ్ళ కదలిక అంటూ ప్రతి పేద విద్యార్థి కలం పట్టి జీవితంలో ఉన్నత స్థాయి కి ఎదగాలని అన్నారు.పేద విద్యార్థుల దీవెనలే హరీష్ అన్నకు సంతృప్తి అని తెలిపారు.నోట్ బుక్ పెన్నుల పంపిణీ కార్యక్రమానికి డి ఎస్ ఎఫ్ ఐ నేతలు గూగులోతు సూర్య ప్రకాష్ సహకరించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ ఎంఎన్ స్వామీ, రిఫీక్ ,యాసిన్, సాజిద్,జాకీర్, జమ్మూ, , యాకుబ్, అల్తాఫ్, దుగ్గి భూపతి,అవారి సంతోష్, దేషబోయిన శ్రీనివాస్ విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# నకిలీ విత్తనాలు ఎరువులు నరికట్టాలి

### అఖిల భారత రైతు కూలీ సంఘం డీమాండ్

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 3:** అఖిల భారత రైతు కూలీ సంఘం కురవి మండల కార్యవర్గం ఆధ్వర్యంలో నకిలీ విత్తనాలు అరికట్టాలని రైతులందరికీ ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉంచాలని రైతుల రుణాలు మాఫీ చేసి కొత్త రుణాలు అందించాలని మంగళవారం కొరవి మండల తహసిల్దారు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి అఖిల భారత రైతు కూలీ సంఘం మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ గుజ్జు దేవేందర్ మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ రంగం రోజురోజుకు సంక్షోభంలో కూరుకుపోతున్నదని అన్నదాతల ఆదాయం తగ్గుతూ అప్పులు పెరిగి దిక్కుతోచక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఇప్పటివరకు దేశవ్యాప్తంగా రైతుల ఆత్మహత్యలు నాలుగు లక్షలకు చేరుకొని ఇంకా కొనసాగుతున్నాయని మోడీ పాలనలో 2014 నుండి 2024వరకు గడిచిన 10 సంవత్సరాలలో రెండు లక్షల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని వారన్నారు. వ్యవసాయ కుటుంబాల సగటు ఆదాయం నెలకు 10,218 కాగా అందులో వ్యవసాయ పంటల నుండి 3,798 వస్తున్నది అంటే రోజురోజుకు ఐదుగురు కుటుంబ సభ్యులకు సగటున 27 రూపాయలు మాత్రమే ఆదాయం వస్తుందని 2019లో జరిగిన 77 వ జాతీయ నమూనా సర్వే నివేదిక పేర్కొన్నదని వారన్నారు. నేటికీ పదివేల ఆదాయం కూడా రాని కుటుంబాలు 87% ఉన్నాయని ఐదు ఎకరాల లోపు వ్యవసాయ కుటుంబాలకు అన్ని విధాలుగా ప్రపంచ బ్యాంకు ప్రామాణికత ప్రకారం రోజురోజుకు 2.15




డాలర్లు అంటే నెలకు పదివేల లోపు ఉన్న వారంతా దరిద్రరేఖకు దిగువ ఉన్నవారే అనగా రైతాంగంలో 87% మంది దారిద్రంలో మగుతున్నారని ఈదుస్థితికి ప్రభుత్వ విదానాలే ప్రధాన కారణమని వ్యవసాయ రంగం పట్ల పక్షపాతం వివక్షత కొనసాగుతుందని వారన్నారు రైతాంగానికి వ్యవసాయ రంగం లాభసాటిగా లేనందున వ్యవసాయం విడిచి తక్కువ వేతనాలకు పరిశ్రమలకు వెళుతున్నారని ప్రపంచ బ్యాంకు ప్రపంచ వాణిజ్య సంస్థల విధానాలు కార్పొరేట్ల బహు ళజాతి కంపెనీల ప్రాబల్యం దోపిడిని పెంచేశయని ఆ విధానాలు వ్యవసాయాన్ని బలిపెట్టి కార్పొరేట్లకు ఆదాయం పెంచే విధానాలను పాలకవర్గాలు అనుసరిస్తున్నాయని రైతులకు సుదీర్ఘకాలంగా మద్దతు ధర లభించడం లేదని పెరుగుతున్న ఉత్పత్తి ఖర్చులకు వచ్చే ఆదాయానికి పొంతన ఉండటం లేదని ఉత్పత్తి ఖర్చులకు తగ్గట్టుగా వ్యవసాయ ఉత్పత్తులకు ధరలు పెరగడం లేదని ఎమ్మెస్ స్వామినాథన్ సిఫార్సుల ప్రకారం సి2 పం 50గా కాకుండా భూమి కవులు వ్యవసాయ అభివృద్ధికి చేసిన పెట్టుబడిని మినయించి ధర నిర్ణయిస్తుందని బిజెపి పాలిత రాష్ట్రాలతో సహా అన్ని రాష్ట్రాలు ప్రతిపాదించిన ధరలను పక్కనపెట్టి మోడీ ప్రభుత్వం ధరలను నిర్ణయిస్తుందని,ఇదీ రైతులకు గిట్టుబాటు ధరగా ఉండడం లేదని ఉత్పత్తి ఖర్చులు అంచనా వేసే విధానం లోపభూయిష్టంగా ఉందని కనీస మద్దతు ధర ఎం ఎస్ పి కి చట్టబద్ధత పై తప్పుడు వాదన లు వినిపిస్తున్నది రైతుల ఆదాయాన్ని దెబ్బతీస్తున్నది ఎంఎస్పీకి గ్యారెంటీ చట్టం తెస్తే దేశ ఆర్థిక వ్యవస్థ నాశనం అవుతుందని వాదించేవారు. గత పది సంవత్సరాలలో కార్పొరేట్లకు మాఫీ చేసిన 14.63 లక్షల కోట్ల గురించి ఎందుకు మాట్లాడాలని వారన్నారు 2019 నుండి కార్పొరేట్లకు ఏడాదికి ఇస్తున్న పన్ను రాయితీ 1.5 లక్షల కోట్లను ఎందుకు దాటవేస్తున్నారని వారు ప్రశ్నించారు అడ్డగోలుగా పన్నులు పేంచి ధరలు పెంచితే దానిపై ఎందుకు నోరు మెదపరని వారు ప్రశ్నించారు దేశ జిడిపి కి 16% అంటే 70 లక్షల కోట్లు అందించే అన్నదాతలకు దానిలో కనీసం నాలుగోవంతు కూడా వ్యవసాయ రంగానికి బడ్జెట్ కేటాయింపులు చేయడం లేదని దేశ వ్యవసాయ రంగాన్ని కాపాడు కొనుటకు పాలకవర్గాల కార్పొరేట్ల అనుకూల విధానాలను తిప్పి సమయం ఆసన్న మైనదని దేశవ్యాప్తంగా బలమైన రైతాంగ ఉద్యమాన్ని నిర్మించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ సామా పాపయ్య అఖిల భారత రైతు కూలీ కురవి మండల నాయకులు కోడి నరసయ్య, మాలోతు వీరన్న, వెంపటి సుధాకర్, వెంపటి పద్మ, లచ్చమ్మ, గణేష్, వెంకన్న, భద్రకాళి తదితరులు పాల్గొన్నారు.



# జనం కోసం... తపించే నేత హరీష్ రావు

**- బెజ్జంకిలో ఘనంగా హరీష్ రావు జన్మదిన వేడుకలు**

**- టపాసులు పేల్చి,సీట్లు పంపిణీ**

**తొలి అక్షరం/కరీంనగర్:** బెజ్జంకి మండలకేంద్రంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షుడు పాకాల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సిద్దిపేట శాసనసభ్యులు, మాజీ మంత్రి వర్యులు తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.టపాసులు కాల్చి, సీట్లు పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ హరీష్ రావు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని,భవిష్యత్ లో మరిన్ని పదవులు చేపట్టాలని, బీఆర్ఎస్ పార్టీకి విస్తృత సేవలు అందించాలని ఆకాంక్షించారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పయనిస్తూ జనం కోసం పరితపిస్తూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి లో చెరగని ముద్ర వేస్తూ అనునిత్యం ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్న నాయకులు హరీష్ రావు అని , నీటి పారుదల శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించి మొక్కవోని పట్టుదల దీక్షతో లక్షల ఎకరాలకు నీరందించేలా భారీ నీటి ప్రాజెక్టుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు రూపకల్పనలో ముందుండి నడచి తెలంగాణ సస్యశ్యామలం కావడంలో ముఖ్య భూమిక పోషించారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# తొర్రూర్ మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ







**● ఇది నిజమైన ఇందిరమ్మ రాజ్యం**

**పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) జూన్ 3:** ప్రభుత్వం పేదల సంక్షేమానికి అంకితమై పనిచేస్తున్నదని పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి స్పష్టం చేశారు. తొర్రూర్ మండల కేంద్రంలోని ఆర్, బి గెస్ట్ హౌస్ లో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాలకుర్తి యశస్విని రెడ్డి పాల్గొన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే స్వయంగా ఇండ్ల స్థలాల పట్టాలను అందజేశారు.ఈ సందర్భంగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.ఇది నిజమైన ఇందిరమ్మ రాజ్యం. ఇక్కడ ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతోంది. ఇంటి కోసం ఎదురు చూస్తున్న పేదలకు ఈ పట్టాలు వారి కలలను సాకారం చేస్తున్నాయి. తలదాచుకునే చోటు కలిగిన ప్రతి కుటుంబం సమాజంలో గౌరవంతో బతికే అవకాశం పొందుతుంది, అని పేర్కొన్నారు.అలాగే, రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఆశ్రయమైన ఇంటిని కల్పించడంలో ఎంతగానో కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఇది కేవలం పట్టా కాదు, పేదల భవిష్యత్తుకి బలమైన బునియాదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు,అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం తలదాచుకునే ఇంటి కోసం భూమిని, నిర్మాణానికి ఆర్థికసహాయాన్ని అందిస్తోంది, అని వివరించారు.కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, పట్టణ నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు, లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పట్టాలు అందుకున్న లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు.ఇన్నేళ్లుగా అద్దె ఇంట్లో జీవితం గడిపాం. ఇప్పుడు మా కుటుంబానికి ఓ గౌరవం వచ్చినట్టు ఉంది," అంటూ ఒక లబ్ధిదారుడు ఆనందంతో చెప్పారు.పట్టాల పంపిణీ అనంతరం, ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి మండలంలో పథకాల అమలు, నిర్మాణ పనుల పురోగతిపై అడిగి తెలుసుకున్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదిగెందుకే ఉచిత కుట్టు శిక్షణ శిబిరం..

**- రాణి రుద్రమ దేవి కుట్టు శిక్షణ కేంద్ర నిర్వాహకులు కటుకు ప్రవీణ్**



**తొలి అక్షరం/గోదావరిఖని: జూన్ 03:** మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసినట్లు రాణి రుద్రమ దేవి కుట్టు శిక్షణ కేంద్ర నిర్వాహకులు కటుకు ప్రవీణ్ తెలిపారు. రామగుండం 13వ డివిజన్ లో రాణి రుద్రమదేవి ఉచిత నైపుణ్య శిక్షణ కేంద్రంలో 45 రోజుల ఉచిత కుట్టు శిక్షణ శిబిరం ఏర్పాటు చేశారు. మంగళవారం ఉచిత కుట్టు శిక్షణ శిబిరం ముగింపు సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, మహిళాభివృద్ధికి ఆర్థికత చేకూరితే మరింత ముందుకెళ్లే అవకాశం ఉందని, ఇందుకు నా వంతు సహాయంగా ఉచిత శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేసి సుమారు 60మంది మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణాలో ఇప్పించడం జరిగిందనీ తెలిపారు. ఈ శిక్షణలో మేము ఎంతగానో నేర్చుకొని మా వంతు సహాయంగా మేము ఆర్థికంగా ముందుకెళ్తామని మహిళా మణులు సంతోషం వ్యక్తం చేశారు. అదేవిధంగా ఉచిత అబాకాస్ క్లాసులను కూడా స్టార్ట్ చేశామని, అబాకాస్ క్లాసుల ద్వారా పిల్లల భవిష్యత్తు ఉజ్వలంగా మారుతుందని భావిస్తూ కటుకు ప్రవీణ్ ఇంత మంచి కార్యక్రమాలకు పూనుకున్నారని పిల్లల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. భరోసా స్వచ్ఛంద సంస్థ ఫౌండేషన్ అధినేత నసీమా బేగం, శిక్షకురాలు రేష్మ, అధిక సంఖ్యలో బస్తీవాసులు, మహిళలు పాల్గొన్నారు.

# తొర్రూర్ మున్సిపల్ పట్టణ అభివృద్ధికి కృషి



**● నూతన వాహనాల ప్రారంభోత్సవం ● 15వ ఆర్థిక సంఘం నుండి కొనుగోలు ● ముఖ్య అతిథిగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) జూన్ 3:** తొర్రూర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ వాహనాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మామిడాల యశస్విని రెడ్డి నూతన వాహనాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ. తొర్రూర్ పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని తొర్రూరు పట్టణం శుభ్రంగా, అభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు మున్సిపల్ వాహనాల కొనుగోలు ఎంతో అవసరం అని ప్రభుత్వ సహకారంతో మున్సిపల్ కార్యాలయానికి అందిన ఈ వాహనాలు, జెసిబి.వాటర్ ట్యాంకర్లు, పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలను అందించేందుకు తోడ్పడతాయని అన్నారు 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి రూపాయలు 89



లక్షల వ్యయంతో కొనుగోలు చేయడం జరిగిందని మున్సిపల్ ప్రజలు తడి చెత్త పొడి చెత్త వేరుచేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని అలాగే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ వందరోజుల కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని అన్నారు.పట్టణంలోని పారిశుద్ధ్య పరిరక్షణ, డ్రైనేజ్ నిర్వహణ, తాగునీటి సరఫరా వంటి అంశాల్లో ఇవి కీలక పాత్ర పోషించనున్నాయని అన్నారు ప్రజలకు మెరుగైన సేవలందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం మున్సిపల్ వ్యవస్థను శక్తివంతం చేస్తుందని మున్సిపల్ సిబ్బంది సమర్థవంతంగా పనిచేస్తే పట్టణ వాతావరణం శుభ్రంగా, ఆరోగ్యంగా మారుతుంది. ప్రజలు కూడా తమ వంతు బాధ్యతగా సహకరించాలని ఈ కార్యక్రమంలో కమిషనర్ శాంతి కుమార్. మున్సిపల్ ఏఈ రంజిత్. మేనేజర్ కట్ట స్వామి. హెల్త్ అసిస్టెంట్ రాజు. వార్డ్ ఆఫీసర్లు. మున్సిపల్ ప్రజా ప్రతినిధులు.సిబ్బంది స్థానిక ప్రజా ప్రతినిధులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, పట్టణ నాయకులు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# అనుమతులులేని పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

**తొలి అక్షరం/పెద్దపల్లి: జూన్ 3:** ప్రభుత్వ అనుమతులు,ఎలాంటి నియమ,నిబంధనలు పాటించకుండా ప్రారంభించిన లక్ష్ ఇంటర్నేషనల్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాధికారి మాధవికి,జిల్లా కలెక్టర్ కు ఏబీవీపి ఆధ్వర్యంలో మంగళవారం వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు. విద్యాశాఖ నుండి అనుమతులు పొందని పాఠశాల విస్తృత ప్రచారం చేయడం పెద్దపల్లిలో చర్చనీయాంశమైందని విద్యాశాఖ నుండి ఎలాంటి అనుమతులు పొందకుండా రెండు పేర్లతో పాఠశాలను ఏర్పాటు చేసి అడ్మిషన్లు చేస్తున్నారని వారు ఆరోపించారు..



# కారు ప్రమాదం తెలుసుకొని స్పందించిన వంశీ కృష్ణ

**తొలి అక్షరం/కాటారం, మే 3:** మండలం గంగారం ఎస్సీ కాలనీలో జరిగిన తీవ్ర రోడ్డు ప్రమాద ఘటన స్థలాన్ని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ గారు తనిఖీ చేశారు. ప్రమాద స్థలానికి చేరుకున్న ఎంపీ అక్కడి బాధితులను పరామర్శించి, ప్రమాదంలో మరణించిన వ్యక్తి కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన ఎంపీ , వెంటనే జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే కి ఫోన్ చేసి అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఘటన జరిగి గంటలు గడుస్తున్నా పోలీసులు స్పందించకపోవడం బాధాకరం.



డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన నిందితుడిని కస్టడీలోకి తీసుకుని ఏం జరుగుతుంది అన్న విషయం తెలియాల్సి ఉంది. ఎస్సీ కాలనీలో నివసించే ప్రజలు తమ ఆవేదనని ఎంపీకి వ్యక్తం చేశారు. మేము దళితులమనే చిన్న చూపు వల్లే పోలీసులు స్పందించడంలేదని భావిస్తున్నాం, అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు రెండు గంటల పాటు రోడ్డుపై మృతదేహం ఉండి కూడా పోలీసు లు అక్కడికి రాకపోవడాన్ని ప్రజలు తీవ్రంగా ఖండించారు. ఎంపీ ప్రజలకు హామీ ఇస్తూ ఈ ఘటనలో బాధితులకు న్యాయ ం జరిగేలా చూస్తాను. నిందితుడిని అరెస్టు చేయించేందుకు పోలీ సులపై ఒత్తిడి తెస్తాను. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకు ండాచర్యలు తీసుకోవాల్సినబాధ్యతను వహిస్తాను, అని చెప్పారు.

# రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలకు పరిష్కారం

● కాంగ్రెస్ తీసుకువచ్చిన భూభారతి రెవెన్యూ చట్టం 2025 తో రైతులకు మేలు ● డీసిసి అధ్యక్షుడు, రాష్ట్ర టియూఎఫ్ఐడిసి కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జూన్3:** రైతుల సమస్యలు పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి రెవెన్యూ చట్టం 2025 తీసుకువచ్చిందని ఇందులో భాగంగానే భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతు భూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందని రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ నరసింహారెడ్డి అన్నారు.మహేశ్వరం మండలం నందిపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో కార్పొరేషన్ చైర్మన్ పాల్గొన్నారు. అధికారులు పూర్తి చేసిన విరాసత్ ధ్రువపత్రాన్ని లబ్ధిదారునికి అందించారు.కాంగ్రెస్ ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసం స్పష్టమైన చట్టాన్ని తీసుకువచ్చిందని వారు వివరించారు.చాలాకాలంగా రైతులు భూ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.భూముల సమస్యలు ఉదాహరణకు పట్టాదారు పాసుపుస్తకంలో పేర్లు తప్పుగా నమోదు కావడం,భూ విస్తీర్ణంలో తప్పుగా నమోదు కావడం లాంటి సమస్యలతో పాటు మరెన్నో పరిష్కరించేందుకు నూతన చట్టాన్ని తీసుకువచ్చిందని తెలిపారు.రెవెన్యూ సదస్సులలో భూమి సంబంధిత సమస్యల ఆర్జీలను తీసుకుని అధికారులు అక్కడే పరిశీలించి పరిష్కరిస్తారని వివరించారు. రెవిన్యూ సదస్సులను రైతులు భూ యజమానులు ఉపయోగించుకోవాలని కోరారు. మండల పార్టీ అధ్యక్షులు యాదయ్య,డిప్యూటీ తాసిల్దార్ నవత,మాజీ సర్పంచ్ దశరథ్,ఆర్ఐ స్వర్ణ కుమారి, సీనియర్ అసిస్టెంట్ నరేందర్,నాగారం పంచాయతీ సెక్రటరీ, నందిపల్లి గ్రామ అధ్యక్షుడు ఎండి షరీఫ్,గణపురం రాజు,బోర్ర దయాకర్,ఒడ్డుమోని దావీద్,ఎర్ర నవీన్ కుమార్ పాల్గొన్నారు.






# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆశ డే కార్యక్రమం

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జూన్3:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సంగం లో ఆశ డే పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు ఆశాలకు సిబ్బందికి పలు సూచనలు చేశారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డాక్టర్ సాంబశివరావు వైద్య సిబ్బందికి,ఆశలకు వస్తున్న వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా నివారణ చర్యలు తీసుకోవాలని జాగ్రత్తలు తెలిపారు.పరిసరాల పరిశుభ్రత పై ప్రజలలో అవగాహన కల్పించి వ్యాధుల నివారణకు తోడ్పడాలని తెలిపారు.వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని తెలిపారు. టిబి,ఎయిడ్స్ నివారణపై ఆశా వర్కర్లకు వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. జిల్లా క్షయ నివారణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఆచార్య,ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ,డాక్టర్ దేవేందర్,డెమో అనిల్ కుమార్, పల్లె దవాఖాన డాక్టర్లు డాక్టర్ శివరాజ్ డాక్టర్ క్రాంతి, డాక్టర్ లావణ్య,డాక్టర్ రాకేష్,క్షయ వ్యాధి నివారణ సూపర్వైజర్లు,ల్యాబ్ టెక్నీషియన్లు,ఆశ వర్కర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# జూన్ 6న తిరుమలపురం గ్రామానికి 1500కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 03:** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం తిరుమలపురం గ్రామానికి సుమారు 1500కోట్ల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతర శాఖల మంత్రులు రానున్న నేపథ్యంలో బహిరంగ సభ స్థలాన్ని, ఏర్పాట్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పరిశీలించారు. సభస్థలం పరిశీలన తర్వాత మీడియా సమావేశం నిర్వహించారు. మీడియా సమావేశంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ జూన్ 6 వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,అలేరు నియోజకవర్గ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడం కోసం వస్తున్న సందర్భంగా సభ స్థలాన్ని, ఏర్పాట్లను పరిశీలించడం జరిగిందన్నారు. తెలంగాణ ప్రతి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపి వాటిని ఆచరణలో చూపిస్తున్నారని అన్నారు.ఈ మెరుకు ప్రతి ఎమ్మెల్యేతో మాట్లాడి కొన్ని సంవత్సరాలుగా శాశ్వతంగా నిలిచిపోయిన అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలపడం జరిగిందన్నారు. ఆలేరు నియోజకవర్గానికి 1500 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనుల కోసం శంకుస్థాపన చేయడం జరుగుతుందని. ఆలేరు నియోజకవర్గ ప్రజల తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి తదితర మంత్రులు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ మేరకు ఆలేరు నియోజ కవర్గం నుండి 6 తారీకు జరగబోయే బహిరంగ సభలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా కాకుండా భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో పెద్ద ఎత్తున భువనగిరి నియోజకవర్గం నుండి యువకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున వస్తున్నట్లు తెలిపారు. 30 ఏళ్ల నుండి ఎదురుచూస్తున్న గంధమల్ల ప్రాజెక్టు 700 కోట్లతో, ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థుల కోసం ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి 200 కోట్లతో, యాదాద్రి మెడికల్ కాలేజీ నిర్మాణం కోసం 183 కోట్లతో, యాదగిరిగుట్ట దేవస్థానం అభివృద్ధి కోసం 100కోట్లతో , సిఆర్ఆర్ – ఎంఆర్ఆర్ – ఆర్, బి నిధులు 80 కోట్ల రూపాయలతో, యాదగిరిగుట్టలో వేద పాఠశాల నిర్మాణానికి 46 కోట్లతో, వేర్ హౌస్ గోదాములు 20 కోట్లతో, కొలనుపాక, కాల్వపల్లి, హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణాల కోసం 15 కోట్లతో, అదేవిధంగా మోటకొండూరును కేవలం మండలంగా చేసి గత ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి చేయలేదని, అందుకే ఈ ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజల కోసం మూడు ప్రభుత్వ కార్యాలయాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. వీటన్నింటిని శంకుస్థాపన చేసేందుకు జూన్ 6వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతర మంత్రులు తుర్కపల్లి మండలం తిరుమలపురం గ్రామానికి రానున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఆలేరు నియోజకవర్గం ఉమ్మడి నల్గొండ నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు , ప్రజాప్రతినిధులు, యువకులు, తరలివచ్చి ఈ సభను విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య , కుంభం అనిల్ కుమార్ రెడ్డి మీడియా సమావేశంలో పిలుపునిచ్చారు.

# నటుడు కమలహాసన్‌పై హైకోర్టు ఆగ్రహం

● మీరేమైనా చరిత్రకారులు అనుకుంటున్నారా? ● ప్రజల మనోభావాలు దెబ్బతీసే హక్కు మీకెక్కడిది ● క్షమాపణలు చెప్పలేని వారు..చిత్రం ఆపొద్దని అగడమేంటి?

**బెంగళూరు,జూన్3:** క్షమాపణలు చెబితే సమస్య సమసిపోయే దానికి ఎందుకీ పట్టుదల అంటూ నటుడు కమలహాసన్‌పై కర్నాటక హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. క్షమాపణలు చెప్పనప్పుడు వ్యాఖ్యలు ఎందుకు చేయాలని కూడా ప్రశ్నించింది. ఇలాంటి వ్యాఖ్యలు చేయడానికి మీరేమైనా చరిత్రకారులా అని నిలదీసింది. 'థగ్ లైఫ్' విడుదలను నిషేధించాలని కోరుతూ కర్ణాటక ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కేఎఫ్‌సీసీ కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, మంగళవారం దీన్ని విచారించిన హైకోర్టు కమల్ హాసన్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎంత పెద్ద నటుడైనప్పటికీ ప్రజల మనోభావాలను దెబ్బతీసే హక్కు ఆయనకు లేదని హెచ్చరించింది. ఈ అంశంపై తీవ్రంగా స్పందించింది. అతడి వ్యాఖ్యలకు ఆధారాలను అడిగింది. 'ఒక్క క్షమాపణ చెబితే అన్నీ పరిష్కారమయ్యేవని' వ్యాఖ్యానించింది. మీరు కమల్‌హాసన్ కావచ్చు లేదా మరెవరైనా కావచ్చు. ప్రజల మనోభావాలను దెబ్బతీయలేరు. ఒక ప్రజాప్రతినిధిగా అలాంటి ప్రకటన చేయకూడదు. మీ కామెంట్స్ వల్ల అశాంతి ఏర్పడింది. కన్నడ ప్రజలు మిమ్మల్ని క్షమాపణలు మాత్రమే అడిగారు. మీరు ఏ ప్రాతిపదికన ఆ ప్రకటన చేశారు? మీరు ఏమైనా చరిత్రకారులా? లేక భాషావేత్తనా? ఎందుకు అలాంటి వ్యాఖ్యలు చేశారని కమల్‌హాసన్‌ను హైకోర్టు ప్రశ్నించింది. క్షమాపణ చెప్పే ఉద్దేశం లేకపోతే, కర్ణాటకలో సినిమా విడుదల ఎందుకని ప్రశ్నించింది. క్షమాపణ చెప్పని పక్షంలో కర్ణాటకలో సినిమాను ఎందుకు ప్రదర్శించాలనుకుంటున్నారు? వదిలేసేయండి. భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ హద్దులు దాటి, ప్రజల మనోభావాలను దెబ్బతీయకూడదు కదా. మీరు క్షమాపణ చెబితే ఏ సమస్యా ఉండదు. మీ సినిమాను ప్రదర్శించటం ద్వారా కర్ణాటక నుంచి కూడా మీరు రూ.కోట్లలో ఆదాయాన్ని పొందవచ్చని కోర్టు పేర్కొంది. కమల్‌హాసన్ ఉద్దేశ పూర్వకంగా ఆ వ్యాఖ్యలు చేయలేదని ఆయన తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకురాగా, 'పరిస్థితుల కారణంగా బాధితుడయ్యే వ్యక్తికీ, వాటిని సృష్టించే వ్యక్తికీ మధ్య చాలా తేడా ఉంది. ఇప్పటికే కమల్‌హాసన్ బాహాటంగా తన అభిప్రాయాన్ని ప్రకటించారు. దాన్ని మీరు ఇప్పుడు కప్పిపుచ్చలేరు. మిగిలింది క్షమాపణలు చెప్పడమే' అని కోర్టు వ్యాఖ్యానించగా, కమల్‌హాసన్ పరిస్థితిని చక్కబరిచేందుకే ప్రయత్నించినా, అది పక్కదారి పట్టిందని ఆయన తరఫు న్యాయవాది అన్నారు. దీనిపై న్యాయమూర్తి స్పందిస్తూ 'కావచ్చు. కానీ, కారణం ఎవరు? మీరే పరిస్థితి చేయిదాటిపోయేలా చేశారు. ఇప్పుడు మీ సినిమాను రక్షించాలని కోరుతున్నారని కోర్టు వ్యాఖ్యానించింది. ఇటీ–వల జరిగిన 'థగ్ లైఫ్' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో తమిళం నుంచి కన్నడ పుట్టిందంటూ కమల్ హాసన్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారానికి కారణమయ్యాయి. దీంతో ఆయన వ్యాఖ్యలపై అధికార, విపక్ష పార్టీలతో పాటు– కర్ణాటక ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కూడా తీవ్రంగా స్పందించాయి. ఈ క్రమంలోనే 'థగ్‌లైఫ్'ని కర్ణాటకలో నిషేధించాలని కోరుతూ కేఫ్‌సీసీ హైకోర్టును ఆశ్రయించింది.

